# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సాహిత్యపత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*




[redacted]

Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
[redacted]

MAY 1989

ADDRESS CORRECTION REQUESTED

# తెలుగుజ్యోతి

తెలుగుకళాసమితి ద్వారా వెలువడుచున్న సాహిత్య పత్రిక

సంపుటం: 6 మే 1989 సంచిక: 5

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
1650 Ohio Avenue, North Brunswick, NJ 08902

తెలుగుకళాసమితి



**Board of Trustees**
**1988 & 1989**

**President**
Mr. Rama K. Chalikonda
(201) 937-6991

**Vice President & Chairperson, Community Affairs**
Mr. Mahesh Saladi
(718) 458-6290

**Secretary**
Dr. V. Rajarao Bandaru
43 Church Lane
East Brunswick, NJ 08816
(201) 821-4268

**Treasurer**
Mr. Krishna Vemuri
(201) 249-8468

**Committee Chairpersons**

**Annual Events**
Ms. Madhavi Vemuri
(201) 251-4983

**Membership Services**
Ms. Prema Reddy
(201) 876-9138

**Special Programs**
Dr. M.D.N. Rao
(201) 627-8245

**Philanthrophic Projects**
Ms. Vijayalakshmi Chimmiri
(718) 445-6098

**Youth Activities**
Ms. Bharathi Kintala
(201) 580-0991

Editor, Telugu Jyothi
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(201) 463-0876



We acknowledge with thanks the Editors of Andhra Jyothi Telugu weekly and Wisdom magazines for allowing us to publish material from their magazines.


## మా మాట:

మొన్న జరిగిన ఉగాది కార్యక్రమం ఆహ్లాదంగా జరిగిందని పలువురూ అన్నారు. ఈ సంచిక 5,6,7 పేజీలలో ఆనాడు జరిగిన విశేషాలు వున్నాయి. సినారె గారన్నట్లు మన Roots ను మన పిల్లలకు వారి భాషలోనే చెప్పినట్లయితే నాగరికతకు చెందిన ఆకులూ కొమ్మలూ పచ్చగా వుంటాయి. ఈ విషయములలో మీ సలహాలు కావాలి. దీన్ని సాధించడానికి మీ మీ పర్సనల్ ఎక్స్పీరియెన్స్ కావాలి. అదేగాక దీన్ని సాధించడానికి ద్రవ్య సహాయం కూడా కావాలి. ఇంకో విషయం. ఈ ఏర్పాటు ప్రగతికి అవసరమా? అనుకోవచ్చు మీరు.. అవసరము లేదనుకుంటే ఈ విషయములను గుర్చి ఆలోచించవలసిన అవసరమే లేదు. అవసరమనుకుంటేనే మీ సహాయం, సలహాలు అవసరం. జ్యోతి ముఖంగా తెలపండి.

కె.ర.

## విషయ సూచిక:


1. మామాట ... 2
2. సినిమా.. కథ... ప్రశాంతా రెడ్డి ... 3
3. ఉగాది కార్యక్రమ సమీక్ష ... 5,6,7
4. 20 QUESTIONS ... ANUPAMA KATTOJU ... 9
5. భయమా? నీకో నమస్కారం ... కథ... ప్రదీప్ చక్రవర్తి ... 11,12,
6. DIFFERET COLOR - ANUPAMA KATTOJU ... 13
7. తడి... కథ... జె. శ్యామల ... 13
8. ఆడమనసు.. కథ... తొత్తడి గణపతి రావు ... 15
9. లాంచీ పాటు.. కథ... ఎస్. బాలు ... 15
10. పొడుపు కథలు... బంగారు సరోజినీ దేవి ... 15
11. హనీమూన్.. కథ... సత్యవాడ సోదరీమణులు ... 17,18,19
12. గతమెప్పుడూ స్వాగతమే!... గేయం.. ప్రసేన్ ... 19
13. అలలు కుక్కలు... గేయం.. వి.వి. రెడ్డి శాస్త్రి ... 19
14. 13 అక్షరముల గళ్ళ నుడికట్టు ... ఎన్. లీలావతి ... 22
15. ఇండియా నాన్.. స్కెచ్... నందివాడ పుష్పకృష్ణమూర్తి ... 23
16. పాపం! లలిత!! .. కథ ... కే. సరోజ ... 24,25
17. మహాశివరాత్రి ... ప్రయాగ రామకృష్ణ ... 27
18. గురువు మాదివ్య .. ప్రయాగ రామకృష్ణ ... 27
19. రూమ్ టు లెట్ ... 29
20. చిత్రవాణి ... 30,31
21. Hindu Religion ... Venkat Kanumalla ... 33
22. MATRIMONIAL ... 35
23. షాక్... కథ... ఎమ్మార్ఖాదరు ... 37
24. పందెం.. కథ... కె.బి. కృష్ణ ... 37
25. ఆధిక్యత... కథ... పి. పాపిరెడ్డి ... 37
26. ఉపకారం.. కథ ... కె. రమాప్రభు ... 37
27. ANSWERS TO QUESTIONS .. 20 ... 39
28. QUESTION OF THEMONTH ... 39


మీ సభ్యత్వ రుసుమును త్వరలో పంపించండి


*EDITORIAL COMMITTEE:* Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V.R. Chary, Mr. Venakaiah Dama, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K.V. Rao, Dr. M.D.N. Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.



*Ad Donations: Cover Pages: $400, Full Page: $300, ½ Page: $175, ¼ Page: $100 per year. Year Starts in January. We will prorate the rates to December usually.*

*PLEASE PATRONIZE OUR ADVERTISERS......*


శ్రీరామపట్టాభిషేకం
– 'వాణి'
విజయవాడ


The Articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or the Telugu Fine Arts Society.

"రాయల్ జ్యూయలర్స్" నుండి ఆ జంట గబగబా బయటకు వచ్చారు. రిక్షా ఎక్కారు. చాలా స్పీడుగా రిక్షా నడిపించి థియేటర్‌కు వచ్చారు. చాలా రష్‌గా వుంది. అయినా ఆమె రెండు టిక్కెట్లు పట్టుకొచ్చింది. ఇద్దరూ థియేటర్‌లోకి వెళ్ళారు. 'దేశానికి నాథుడు' అనే సినిమా అది. పూర్తి బూతు పాటలు, ద్వంద్వార్థాలు కలిగిన చిత్ర రాజమది. చాలా రష్‌గా వుంది. ఈలలు, కేకలు, నిరోధ్ బెలూన్లు, రకరకాల రంగురంగు కాగితాలు - థియేటరంతా వీర విహారం చేస్తున్నాయి. అటువంటి భీకర వాతావరణంలో ఆ జంట సినిమా చూస్తున్నది.

ఎట్టకేలకు సినిమా ముగిసింది. తోసుకొంటూ-పరు గెత్తుకుంటూ-ఎగురుతూ, గంతులేస్తూ జనం బయటకు రాసాగారు. ఆ జంట నలుగుతూ బయట కొచ్చింది.

వచ్చి రిక్షా ఎక్కి, 'బస్టాండుకు పోనీయ్' అన్నారు. బస్ దగ్గరకు వచ్చి టిక్కెట్లు కొంటానికి జాకెట్టు లోనికి చెయ్యి పోనిచ్చింది. అక్కడ పర్సు లేదు. ఆమె గుండె గుభేలు మన్నది. మొత్తం హృదయమంతా తడుముకొన్నది. ఎక్కడా పర్సులేదు, తాము ఇందాక "రాయల్ జ్యూయలర్స్"లో కొన్న దిద్దులు జతా లేదు. మెల్లిగా విషయం భర్తకు చెప్పింది. చిందులు తొక్కాడు. గట్టిగా అరిచాడు. స్త్రీ జనాన్ని, వాళ్ళ సినిమా పిచ్చిని

## సినిమా

వేనోళ్ళుగా దూషించాడు. 'పద, రిక్షా ఎక్కు' అని తిరిగి 'రాయల్ జ్యూయలర్స్' దగ్గరకు వచ్చారు. వారికి జరిగింది చెప్పారు. వారు ఇద్దర్నీ జ్యూయలర్స్ ఎసోసియేషన్ ప్రెసిడెంట్ దగ్గరకు పంపారు. అక్కడ ఒక సర్క్యులర్‌తో అన్ని షాపులకూ నోటీసు పంపితే ఆ దుద్దుల జత ఎవరయినా తీసుకొస్తే పోలీసులకు అప్పజెప్పుతారు షాపులవారు. ఆ జంట జ్యూయలర్స్ ప్రెసిడెంటు గారి దగ్గరకు వచ్చారు. ఆయన రసికరాజు.

జరిగిందంతా చెప్పారు. ఆయన సర్క్యులర్ రాసి-అన్ని షాపులకూ పంపించాడు.

చివరగా ఓ ప్రశ్న వేశాడు.

'అమ్మా పర్సు మీరు ఎక్కడ పెట్టుకొన్నారు?'

ఆమె సిగ్గుపడి జాకెట్టు చూపింది.

"అక్కడ ఉన్న పర్సు తీశాడంటే వాడు సామాన్యమైన దొంగ కాదమ్మా! చాలా స్కిల్ గలవాడై వుంటాడు" అన్నాడు రసికరాజు.

"వాడి బొంద స్కిల్. ఈ ఆడోళ్ళకి సినిమా పిచ్చి వుందే... అది వంటిమీద గుడ్డకూడా నిలవనీయటం లేదండీ" అన్నాడు భర్త కోపంగా. అతనికి ప్రొద్దున చెల్లించిన రొక్కం పదహారు వందలు గుర్తుకొచ్చింది.

ఆమె వెంటనే కోపంగా 'ఆ మాత్రం నాకు తెలియకపోలేదు. కానీ ఆ పని చేసింది మీరు అనుకొన్నాను. పర్సుతో మీకేం పని అనుకొన్నాను...' అంది.

భర్త తెల్లబోయాడు.

'రసికరాజు' ఆనందించాడు.

ఆమె - పాపం - సగటు స్త్రీ!

(ఇది జరిగిన కథ) —ప్రసాదార్క




ఇద్దరు నటుల సంభాషణ:

"నేను చచ్చిపోయినట్టు నటించిన సీను చూసి మా ఆవిడ నిజంగా ఏడ్చేసింది."

"అంతేగదా! నేను వేసిన వేషం చూసి ఇన్సూరెన్స్ కంపెనీ వాళ్ళు ఇన్సూరెన్స్ డబ్బులిచ్చేశారు."

సినిమా టిక్కెట్లు తీసుకొన్న భుజంగం చిల్లర లెక్కపెట్టుకొని తిరిగి బుకింగ్ దగ్గరకొచ్చాడు.

"చూడండి. మీరిచ్చిన చిల్లర సరిగాలేదు"

"అయితే ఏం చెయ్యమంటావయ్యా! ఇచ్చినప్పుడే కౌంటర్ దగ్గర లెక్కెట్టు కోవాలి- తెలిసిందా! ఇంకా చూస్తావేం పోవయ్యా!" అన్నాడు బుకింగాయన.

"అలాగే. పదిరూపాయలు ఎక్కువ స్తేనూ. అందుకని" అన్నాడు భుజంగం చిల్లర జేబులో వేసుకుంటూ.

—కె. మదన్ మోహన్ రావు. విజయవాడ





Internationally Acclaimed Indian Classical Dancer and Choreographic Virtuoso

# Padmasri Dr. Padma Subrahmanyam

*with her Troupe of Musicians and Dancers*

**SATURDAY, JULY 1 • 7:00 p.m.**

***performing***

*Ramaya Tubhyam Namah*
&
*Jatayu Moksa*

Choreographed to Tchaikovsky's Overture to Romeo and Juliet

**Annenberg Center**
**Zellerbach Theatre • 3680 Walnut Street Ct.**
**Philadelphia, PA**

*Benefit Performance Tickets $35 $25 $15*

**FOR TICKETS & INFORMATION**

**Arsha Vidya Inst.**
**717-992-2339**

**Ms. Rupaka Mahalingaiah**
**201-493-3423**

**Dr. Padma Subrahmanyam**, an internationally renowned performer, choreographer, and research scholar, has perfected a unique dance form called **Bharata Nrithyam**. It is a creative blend of the classical dance forms such as, Bharata Natyam, Kuchipudi, Mohiniattam, and Odissi, based on the most ancient treatise on dance, Bharata's *Natya Sastra*. Dr. Subrahmanyam has been distinguished with Padmasri, the Indian National Award for excellence in a performing art. The Soviet Union and Australia have made films honoring her work.

***Sponsored by Arsha Vidya Gurukulam, P.O. Box 1059, Saylorsburg, Pa. 18353***

## తె.క.స. ప్రథమ కవి సమ్మేళనము:

ఏప్రెల్ 14వ తేదీన పద్మశ్రీ డా॥ సి. నారాయణరెడ్డి గారి అమెరికా పర్యటన సందర్భంగా మన ప్రత్యేక కార్యక్రమముల ట్రస్టీ: డా॥ MDN రావు పర్యవేక్షణలో మౌంటెన్ లేక్స్ పబ్లిక్ లైబ్రరీలో ఘనంగా జరిగింది. ముందుగా డా॥ రావుగారు కార్యక్రమాన్ని పరిచయం చేశారు. అనంతరం శ్రీమతి బులుసు సర్వలక్ష్మిగారు డా॥ సి. నారాయణరెడ్డి గారిని పరిచయం చేశారు. ఆ వెనుక డా॥ చెరుకుపల్లి నెహ్రూ గారు ప్రొఫెసర్ వారణాసి ప్రసాద్ గారు వ్రాసిన కవితను చదివారు. ఆ వెనుక శ్రీమతి ఇందిరా కొల్లి, డా॥ శివరాజు పరబ్రహ్మమూర్తి, డా॥ కిడాంబి రఘునాథ్, డా॥ ఎం.డి.ఎన్. రావు గారలు కావ్యగానం చేశారు. పిమ్మట సినారె గారు తెలుగులో వుండే మాధుర్యమును గురించి మాట్లాడారు. కార్యక్రమం కుమారి ఉష్మనముంచి భారతి ప్రార్థనా గీతాలతో ప్రారంభమైంది. పాల్గొన్న వారికి జ్ఞాపికలను, సినారెగారికి ఒక plaque ను సమర్పించారు. ఈ విధంగా మొదటి కవిసమ్మేళన కార్యక్రమం ముగిసింది.

# ఉగాది కార్యక్రమం - సినారెకు సన్మానం

ఏప్రెల్ 15వ తేదీ సమర్‌సెట్, న్యూజెర్సీ లోని ఫ్రాంక్లిన్ హైస్కూలులో శుక్ల నామ సంవత్సర ఉగాది కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమములో ముఖ్య అంశం, 1988 రాజాలక్ష్మి అవార్డు గ్రహీత అయిన పద్మశ్రీ డా॥ సి. నారాయణరెడ్డి గారిని కె.వి. రావు - జ్యోతిరావు అవార్డుతో సన్మానించటం. ముందుగా మన అధ్యక్షులు చలికొండ రామకృష్ణగారు సభికులను, ముఖ్యాతిథులను సభకాహ్వానించారు. ఆ వెనుక మన సాంస్కృతిక కార్యక్రమముల ట్రస్టీ శ్రీమతి వేమూరి మాధవి గారు కార్యక్రమాంశములను వివరించారు. ప్రథమంగా డా॥ కిడాంబి రఘునాథ్ వ్యాఖ్యాతగా, శ్రీమతి ప్రభ రఘునాథ్ కార్యకర్తృత్వంలో "రసధుని" సంగీత కార్యక్రమం లో శ్రీమతులు నిర్మలా పరంజ్యోతి, ఉషా సూరం పూడి, శ్రీదేవి చారి, ఉషా రఘురాం సాతలూరి, ప్రభ రఘునాథ్, కుమారి ఉషా రఘునాథ్, వీణలపై శ్రీమతులు అంబారావు, కల్పకం కొత్తమాసు, సింథసైజర్ పై డా॥ కే.వి. ఆర్. చారి, తబలాపై చిరంజీవి ప్రశాంత్ కొప్పెర్లకోట పాల్గొన్నారు. అన్నమాచార్యులు, భక్త రామదాసు పదకవితలతో కూడుకొన్న ఈ కార్యక్రమం బాగుందని పలువురు ప్రశంసించారు. ఆ వెనుక జరిగిన సన్మాన కార్యక్రమమునకు, డా॥ రామలింగస్వామి, ప్రొఫెసర్ వేమూరి వేంకటరామనాథం, డా॥ సి. నారాయణరెడ్డి, డా॥ కే.వి. రావు, డా॥ జ్యోతిరావులను వేదిక మీదకు శ్రీ రామకృష్ణ గారు ఆహ్వానించారు. తరువాత శ్రీమతి మాధవి గారు రాజాలక్ష్మి ఫౌండేషన్ గురించి క్లుప్తంగా మాట్లాడి, యునైటెడ్ నేషన్స్‌లో అడ్వైజరుగా పని చేసి, ప్రస్తుతం ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ, లండన్ లో విజిటింగ్ ప్రొఫెసర్ గా వుంటున్న ప్రముఖ కవులు శ్రీ రామనాథం గారిని ముఖ్యాతిథులుగా పరిచయం గావించమన్నారు. శ్రీ రామనాథంగారు తమకు, డా॥ నారాయణరెడ్డి గారలకు వున్న పరిచయాన్ని నెమరువేస్తూ, సినారె కవితలలోని కొన్ని భాగాలను చదివారు. పిదప సినారె గారి కవిత "కవిత నా చిరునామా" అనే కవితా రూపకు ప్రత్యాహ (Aliberty, వ్యాపదేశంలాగ) గా, స్వచ్ఛందంగా వ్రాసిన గేయాన్ని చదివి డా॥ సినారెకు అందించారు.

---

ఈ ఉగాది కార్యక్రమం ముందు వేపపూత పచ్చడితో కూడిన షడ్రుచుల విందు భోజనం ఆహ్లాదంగా జరిగింది. ఈ విందు సమకూర్చిన వారందరికీ అభినందనలు

---

6 ఈ విందుకు సహాయపడిన వారి పేర్లను ప్రచురించగలం.

— కి.ర.

## చిరునామా కవిత: వేమూరి వేంకట రామనాథం
OXFORD, ENGLAND

కవిత కవిత యూ
వేపేనంటూ
అయోమయంగా
అన్వేషిస్తూ
బజాన జారే
జాబుల మూటను
చూస్తూ దీనంగా
విలపిస్తూ స్వగతంగా
వస్తున్నాడు తపాలా జవాను.
పేరు లేదు నంబరూ లేదు
అన్ని కొంపలు ఒకే మాదిరే
అనుకున్నాడు తపాల జవాను.
ఎవరూ బయటికి రానే రారే
జన సమ్మర్దం లేనే లేదే
నేలా నింగీ పెదవులు బిగించి
ఎండలు నవ్వాయీ వూళ్ళో.
పోనీ జాబులు కొన్ని చించి
చూస్తే దొరుకును ఆచూకీ
అబ్బబ్బో అది చట్ట విరుద్ధం
భయపడ్డాడు తపాలా జవాను.
విసిగిపోయి అలసటలో జవాను
చెట్టు నీడలో చతికిలపడగా
తళుకుళుకు మంటూ దూరంగా
ఒకచక్కని చిన్నది కనిపించె
ఏయింట్లోంచో రాలేదే
కళ్ళు కదల్చని చెలువమ్మ
గాలి విమానం దిగివచ్చిందా?
అనుకున్నాడు తపాలా జవాను.
లేడిపిల్ల గంతులాంగ
సంజలవాడి ఝల్లు వయ్యారంగా
తనవైపే తన కోసంగా
వస్తున్నది ఆ చక్కని కన్నె.
మొదటి జాబు పైకెత్తింది
పైవేపంతా ఎన్నడు లేని
గులాబీ బొమ్మలు
పరువపు కన్నెల
చెక్కిళ్ళల్లే కనపడ్డాయి
ఇంకో జాబును అందించింది
ఎన్నడు లేని వెన్నెల ముద్దలలాగా
మల్లెల గుత్తుల బొమ్మలు
అందంగా కనబడ్డాయి.
మరో జాబు పైకెత్తింది
పెళ్ళికూతురు పాదాల పసుపులా
పంతమైన చేమంతి బొమ్మలు
మురిపెంగా కనబడ్డాయి.
వేరొక జాబును తీసింది
సత్యభామ వంపుల జడలాగా
బుస బుసలాడే ఆమని
తీవెల బొమ్మలు కనపడ్డాయి
ఇలాగే ఎన్ని జాబులు తీస్తే
బంతిపూలు చంద్రకాంతములును
జపాపుష్పములు ఎన్నో ఎన్నో
మున్ను ఎన్నడూ లేనే లేని
బొమ్మలు కనపడ్డాయి
"నాకు తెలియునోయీ నీ బెంగ
ఏ జాబే యింటికి చేర్చేదాయని.
ఆ యిళ్ళను అటు చూస్తే
నీకే తెలుస్తుంది లే జవాబు".
అచ్చెరువొందితే కన్నీటి జల్లు
తుడుచుకుని యిళ్ళను చూశాడు.
ఎన్నడు లేని పూలతోట
ప్రతియింటి ముందర వెలసింది.
గులాబీల తోటొక చోటుంది
మల్లెపూల తోట యింకొక యింట
చేమంతుల మడి వేరొకచోట
తీవెల మాలికలు అలాగే
"ఎంత తేలికో చూశావా?
గులాబి జాబును గులాబి యింట
మల్లెల జాబును మల్లెల యింట
వేయవోయి తపాలా జవాను".
పికిలి పోయీ కలిసినట్లుగా
చీకటి వెన్నెల కలయికలాగా
బొమ్మల జాబులు పైకెత్తి
ప్రశ్నించాడు తపాలా జవాను.
'మిగిలిన జాబుల మాటేమో?
బొమ్మలు ఏమీ లేవే?'
కళ్ళార్పేస్తూ పలికింది చిరునవ్వుల చిన్నారి
"అదిగో అక్కడ సెలయేరుండే
నా బాల్యంగా చూస్తున్నానే
అడుగు లేని ఆ పాయల్లో
దులపవోయి తపాలా జాబు"
తళుకుళుకు మంటూ శరీరమంతా
ఆర్పని కళ్ళుగ ఆకాశంలో
వెలుగుల్లో కలిసిందా చిన్నారి
పైకన్నియ పై కన్నట్లు
రెపరెపలాడే రెప్పల సడిలో
చూశాడు జవాను జాబుల వంక
బొమ్మలు లేవు యిళ్ళకు ముందు
పూలతోటలూ ఏమీ లేవు
వెన్నెల వెలుగూ, వీణల మెలుగూ
ఎదలో మెత్తందనమూ కలిసిన
ఆ చిన్నారి వినా గతి ఏమని
విలపించాడు తపాలా జవాను.
సెలయేటికి దాపున చిరుగాలులు
వగపు కుం సరిగమలల్లాయి.
ఒక్కొ జాబు పై కురిసింది నాట్యం చేసే
మాటల్లో నేదేవ్వరికో తెలుసా అంటూ.
ఎదురుగ విశ్వంభరలో నిల్చిన
కవికోకిల చూపినారే.

ఆ వెనుక ALL INDIA MEDICAL SERVICES DIRECTOR, DIRECTOR-GENERAL OF INDIAN COUNCIL OF MEDICAL RESEARCH, NATIONAL INSTITUTE OF HEALTH SCHOLAR, HARVARD SCHOOL OF PUBLIC HEALTH లో VISITING PROFESSOR, UNICEF, SPECIAL ADVISOR గా వుంటున్న డా॥ రామలింగ స్వామి గారు సినారె కు డా॥ కే.వి.రావు - డా॥ జ్యోతి రావు అవార్డు ($1500), తె.క.స. జ్ఞాపికను బహూకరిస్తూ అలా అన్నారు "What a great honor in making this presentation to Dr. Narayana Reddy garu. Dr. Ramanadham read out a few excerpts from the writings of Narayana Reddy garu. There is one that caught my mind. That is "మనస్సు". The human mind is what makes a human being in his malignant behaviour or in his benign behaviour. These are the extraordinary statements that comes from his vivid poetry and then Ramanadham's own rendition of a vision that is also the making of the mind. We can nurture the human mind, develop it in a way that man becomes and behaves like a unique species that he is. This is the lesson I learnt this evening. I want to join TFAS and its President, Mr. Ramakrishna in offering my felicitations to the Poet DR. C. Narayana Reddy. I say what a pleasant evening this is and am particularly happy to see so many children in the audience. It is these children that we should really be aiming at for building the future of our society. Thank you very much Dr K.V.Rao who has been instrumental in making me come here. Dr K.V.Rao & Dr Jyothi Rao have played valuable role in building this society. My wife & I want to thank you for all the goodness and wonderful time that you have given us.

ఆచార్య సి. నారాయణరెడ్డి గారు:

"వేదిక మీద వున్న అంతర్జాతీయ విద్యావేత్తలు, విజ్ఞాన వేత్తలు డా. రామలింగ స్వామి గారూ, ఆచార్య వేమూరి వేంకటరామనాథం గారూ, ఇద్దరు దాతలు – వైద్యదాతలు, విత్తదాతలు డా. కే.వి.రావు, డా. జ్యోతి రావ్, సభ్యలో ఎంతో ఆప్యాయతతో కూర్చున్న తెలుగువారు దరికీ నా నమస్కారములు.

చలికొండ రామకృష్ణ, డా॥ రఘునాథ్, ఇతర కార్యకర్తల అభ్యర్థన మేరకు ఈ సమావేశంలో పాల్గొంటున్నాను. దక్షిణా భారతంలోనే అక్షీణమైన వదాన్యతలో అనేకుల హృదయాలలో పీఠం వేసుకున్న రమణయ్య రాజా గారు వ్యాపారవేత్త. రాజాలక్ష్మి ఫౌండేషన్ ప్రారంభించి శ్రీశ్రీ గారితో మొదలు కొని నాదాకా ఆయా రంగాలలో ప్రముఖులైన వారికి, నిష్ణాతులైన వారికి విత్తరూపంలో, సన్మాన రూపంలో ఈ బహుమతులివ్వడం అనే సంప్రదాయాన్ని నెలకొల్పారు. కొన్నేళ్ళక్రితం ఈ అవార్డును పొందిన వారికి మనం ఒక అనుబంధ అవార్డు (supplementary award) ఎందుకు ఇవ్వకూడదూ, ఆంధ్రదేశంలోనూ దక్షిణాదిలో వున్న ఈ విశేషులను, న్యూజెర్సీ-న్యూయార్కు లకు ఎందుకు ఆహ్వానించకూడదూ అన్న సత్సంకల్పం డా. కే.వి.రావు - డా. జ్యోతిరావు దంపతుల హృదయాల్లో ఒకేసారి మెరిసింది. ఆరకమైన మెరుపు – మామూలుగా మెరుపు ఒక్క క్షణం మెరుస్తుంది. గగనంలో కలిసిపోతుంది. కొన్ని మెరుపులు వెలుగులై, వెన్నెలలై, సోలార్ ఎనర్జీలాగా రూపొందుతాయి. ఆ రకంగా ఈ అనుబంధ అవార్డును రాజాలక్ష్మి అవార్డు గ్రహీతకు ఇవ్వాలని వారు కొన్ని సంవత్సరాలుగా ఆహ్వానిస్తున్నారు. అటువంటి వారిలో ఇప్పటికి చివరివాణ్ణి నేను కావడం నాకు సంతోషంగా వుంది. రాజాలక్ష్మి అవార్డు మొట్టమొదట మహాకవి శ్రీశ్రీకి లభించింది. మధ్యలో తొమ్మిది సంవత్సరాలు వివిధ రంగాల్లో కాముఖులు (?) తిరిగిన వాళ్ళకు లభించింది. మళ్ళ శ్రీశ్రీ తరువాత పది సంవత్సరాలకు సాహిత్య రంగానికి చెందిన వాళ్ళకు లభించాలని వుందేమో – ఇది లభించడం నన్ను వరించింది. అందుకు ఈ వేదికాముఖంగా రమణయ్య రాజా గారి వదాన్యతను ప్రశంసిస్తున్నాను.

మేఘానికి తన నీళ్ళు ఖాళీ చెయ్యవలసిన అవసరం లేదు. పండిన చెట్టుకు ముగ్గిన పండును నేలమీద వదలవలసిన అవసరం లేదు. కానీ, మేఘం గుణం వర్షించడం, పండిన చెట్టు గుణం పండ్లనందించడం... ఈ గుణాన్నే దాన్నే వదాన్యత అంటాము. దాతృత్వమూ అంటాము. త్యాగబుద్ధి అంటాము. కోట్లు సంపాదించిన వాళ్ళు వేలు ఖర్చుపెట్టడం వదాన్యత నాదృష్టిలో. అంత ఖర్చుపెట్టమనను. గురజాడ అప్పారావు గారు "మంచి అన్నది పెంచుమన్నా" అన్నారు. నేను కొంతకాలం క్రితం అవే వాక్కే మంచి అన్నది పెంచుమన్నా కాదు. "మంచి అన్నది పంచుమన్నా" అని. కాని కాలం గడిచిన కొద్దీ, లక్ష్మీకటాక్షం పెరిగిన కొద్దీ ... పంచి అన్నది పెంచుమన్నా" అన్నది బాగా పెరిగిపోతుంది. అయితే ప్రాపంచిక, లౌకిక రంగానికి నిబద్ధుడైన కవిగా పంచిని పెంచడం వ్యతిరేకించను.... ఆ వైరాగ్యం ఇంకా రాలేదు... మోక్షలక్ష్మీ కటాక్షం పొందాలనే తలంపు లేదింకా... కొన్ని చేయవలసిన పనులున్నాయి.... పంచి అన్నది పెంచుమన్నా అన్నది అంగీకరిస్తాను గానీ, సోదరా, "పంచి యన్నది పంచుమన్నా" అంటాను. పంచితే, పంచినదే పంచే గుణం అబ్బితే ఒక మానవుని వ్యక్తిత్వానికి పరిపూర్ణత సిద్ధిస్తుంది. ఎందరం సంపాదిస్తాం. సంపాదించిన దాంట్లో కొంత ఇవ్వడం మన హైందవ మతంలో వుంది. ఇస్లాం మతంలో వుంది. క్రైస్తవ మతంలో వుంది. అన్ని మతాల్లో వుంది...... రావు దంపతులకు వేదికాముఖంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

నిన్న డా. దుర్గా నాగేశ్వరరావు ఒక చిన్న సమ్మేళనము ఏర్పాటు చేసి, ఇక్కడ తెలుగు వారు, తెలుగు ఇక్కడ బాగా ప్రాకంలో (?) వుండాలంటే మీరు సలహా ఇస్తారు అనడిగారు. నేను 1981లో తానా కాన్ఫరెన్సుకు వచ్చిన తరుణంలో అప్పుడున్న వర్ధమాన ఉత్సాహంలో మన తెలుగు బిడ్డలకు తెలుగు నేర్పించాలి. స్కూళ్లో బిగించాలని అన్నాను. కానీ ఇప్పుడు ఏమంటున్నానంటే, ప్రధాన స్రవంతి నగరంలో ప్రవహిస్తున్నది. వృత్తుల రూపంలో ప్రవహిస్తున్నది. ఆ ప్రధాన జీవన స్రవంతికి మన వాళ్ళు దూరం కాకుండా ఉండాలి. ఇవాళ రామలింగ స్వామి గారు అంతర్జాతీయ స్థాయిలో ఒక మహోన్నత శిఖరం అందుకున్నారంటే.. ఆచార్య రామనాథం గారు .. ఉస్మానియా విశ్వవిద్యాలయములో నేను రీడర్ గా ఉన్నప్పుడు, ఆయన ప్రొఫెసర్ గా వున్నారు ఆయనన్నారు మేము ఒకే అంతస్తులో ఉండే వాళ్ళమని... బిల్డింగ్ అంతస్తు ఒకటే అయినా పేరు అంతస్తు ఒకటి కాదని వారు మరచిపోకూడదు. నేను అప్పటికి పసివాణ్ణే — కాబట్టి ఇద్దరు మహనీయులు ఇక్కడ వున్నారంటే — ఆంధ్రదేశంలో పుట్టి, తెలుగు నాభిలో మొలకెత్తిన ఈ కీర్తినాదం విశ్వస్థాయిలో వ్యాపించడం మనకు కావాలి. చిన్ని నా పొట్టకు శ్రీరామరక్ష అని అంతవరకే పరిమితం కాకూడదు. కాబట్టి తెలుగు బిడ్డలు ప్రధాన జీవన స్రవంతిలో భాగస్వాములుగా వుంటూ ఇంట్లో మాత్రం తెలుగు మాట్లాడే ప్రయత్నాలు చేయాలి. అయితే క్రాస్ కల్చర్లోని సమస్యలు వస్తున్నాయి.... బాధలు, సమస్యలు అందరికీ వుంటాయి.... వీధుల్లో తిరిగే వాళ్ళకు బాధలు తక్కువ... ప్రపంచ పదులులో వ్రాసినట్లు... "ఎంతటి సత్యానికైన ఏవో కల్లల బాధలు,.. ఎంతటి దేశానికైన ఏవో ఎల్లల బాధలు... బాధలు లేనివి ఎవడికి ఏదో ఒక రూపంలో... ఎంతటి శీలానికైన ఏవో ధూర్తుల బాధలు... ఎంతటి సింహానికైన ఏవో దోమల బాధలు..... కాబట్టి బాధలు తప్పవు. ఉన్నాయని తప్పించుకుపోవడం భీరువు లక్షణం.... ఇన్ని సమస్యలు... సుఖంలో

ఘనం వస్తున్నది... మీరు ప్రతిభతో నిలబడ్డారు.. పరిశ్రమతో నిలబడ్డారు.. కాబట్టి ఇవ్వాళ ఈ సమస్యలను అధిగమిస్తూ దాటుతూ... పిల్లలకు తెలుగు ఎలా నేర్పాలి అనేది ఒక సమస్య అయింది. తెలుగు సంస్కృతిని, భాషను గురించి ఇంగ్లీషులో Booklets...... తెలుగు సంస్కృతి, తెలుగు ప్రాచీన కథలు.. ఇంగ్లీషులో టైటిల్ పెట్టి, రోమన్ లిపిలో తెలుగు మాటలు పెట్టి మన త్యాగయ్య, అన్నమయ్య, మన జానపద గీతాల గురించి Pictorial, సచిత్రంగా, అందంగా పుస్తకాలందిస్తే.. వాళ్ళకళ్ళను మీరు రెస్క్యూ చేస్తే వారు నేర్చుకోకుండా ఏం చేస్తారూ?.. రాని భాషను నేర్చుకున్న వారు... రాని సంస్కృతిలో ఎదురీదుతున్న వాళ్ళు ఆ పిల్లలకు వీలుగా నేర్పడంలేదేమో అని నా అనుమానం.. వింటారు.. కానీ తెలుగులో మాట్లాడరూ అన్నది నేనెప్పుడూ వింటూనే వున్నాను... దీనికి ఒకే మార్గం.. వినే ఓపికతో పాటు, చదివే ఓపిక కావాలి.... దీన్నింగ్లీషులో నేర్పిస్తే... Telugu is such a great language.. అనే ప్రశ్న ఉదయిస్తే నేను తెలుగే చదువుతానను అనే దానికి ఆస్కారముంది....మన్నించాలి! నన్నప్పుడే గట్టిగా చెవులు పెట్టి నేర్పించి వుంటే, నేను తెలుగే నేర్చుకునే వుండేదాన్ని అన్నది నేను వినకపోలేదు..... ఇంగ్లీషు ద్వారా తెలుగు ప్రచురణలు ప్రచురించాలని భావించి చెప్తాను. ఇక్కడి పెద్దలూ అందుకు పూనుకోవాలి.... ఏమైనా ఇతర ఖండాలకు వచ్చి, తమ వ్యక్తిత్వాన్ని నిలుపుకుంటూ, ప్రధాన జీవన స్రవంతిలో భాగస్వాములుగా వుంటూ అభ్యుదయానికి తోడ్పడుతున్న తెలుగువారికి నా ప్రశంసను, అభినందనను తెలుపుతున్నాను..... ఈ అదృష్టం అనేది తెలుగు భాషకు లేదు. ఇంగ్లీషు భాష ఇంగ్లీషు భాషే కాదు:... ఇంగ్లీషు భాష ఇతర భాషలలో పదాలను లెక్కలేనంతగా జీర్ణించుకోవడం వల్ల, అది గొప్ప భాష అయింది. Latin, Greek, Roman, Arabic, French, Italian, Sanskrit, చివరకు తెలుగు భాషలోని పందికొక్కును Bandicoot గా మార్చుకోవడం... ఇంగ్లీషు భాష విశాలమయిన జీర్ణకోశం ఏర్పరచుకుంది... ఇంగ్లీషు భాషకున్న లక్షణాలు తెలుగు భాషకున్నాయి. అచ్చ తెలుగంటూ లేదు. పెద్దలకు తెలుసు.... సంస్కృత భాషలో పదజాలమంతా తెలుగు అమర్చుకుంది.. మొట్టమొదటి తెలుగు పద్యం.. నన్నయ భట్టారకునిది.

"రాజకులైక భూషణుడు, రాజమనోహరుడు, అన్యరాజ తేజో జయశాలి, శౌర్యుడు, విశుద్ధ యశశ్శరదిందు చంద్రికా రాజిత సర్వలోకుడు, అపరాజిత భూరి భుజాకృపాణ ధారా జలశాంత శాత్రమహరాగుడు, రాజమహేంద్రుడు ఉన్నతిన్..." ఈ మొత్తం పద్యంలో తెలుగు డు, ఉన్ మొదలైనవే....... మన మొట్టమొదటి పద్యాలలో ఇంత సంస్కృతముందే అని దిగులు పడవలసిన అవసరము లేదు... ఆ భాష మన తెలుగు భాషలో జీర్ణించుకొని వున్నందుకు అదృష్టంగా భావిస్తున్నాను. ఈ శైలి ఇప్పుడు పత్రిక భాషలలో వుంది... భారత దేశప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ లోకసభలో ప్రసంగిస్తూ.... అంతా సంస్కృతము... లో మాత్రం తెలుగు, తు మాత్రం తెలుగు.. ఇది మైనం లాంటి భాష... ఎదిగే భాష.. తనలో ఎన్నింటినో సమన్వయించుకుంది.. కలుపుకుంది.. అందులోనే గొప్పతనముంది. ... ఏ భాషాపదమైనా... ఒక తెలుగుమంత్రి.. పాపం పితృభాష తెలుగు, మాతృభాష కాదు.. ఆయన నీ సభలో మాట్లాడానికి. నేను టిప్ ఇచ్చాను. "మీరు ఇంగ్లీషు పదాలకన్నింటికి టుక్... టక్... టుక్ అని కలుపమన్నాను.. ఎలాగంటే, "ఈ గ్రేట్ కాన్ఫరెన్సుకి, నన్ను ఇన్వైట్ చేసి హానర్ చేసినందుకు థాంక్స్ ఆఫర్ చేస్తున్నాను" అన్నాను... ఇంగ్లీషులో మన పిల్లలు తెలుగు మాట వేస్తేనవ్వు అలాగే మనం అనే, "డాడీ, అంకుల్‌తో డిస్కస్ చేస్తుంటే లెటర్ గురించి" అంటే ఎవ్వరూ విచారపడరు. బాధపడరు. హాయిగా వుంటుంది... అదే తెలుగు.. ఇంగ్లీషులో ఇతర భాషల ప్రభావమంతా తీసివేస్తే మిగిలేదేమీ లేదు... ఇతర భాషా పదాలు మన భాషలో వస్తున్నాయంటే సిగ్గుపడవలసిన అవసరము లేదు.... తరాజు.. తిక్కన మహాకవి త్రాసుని వాడారు.. శ్రీనాథుడు.. ఖుషీ-మీరక్ సురదాన.... ఖుషీ - ఖుషీ - పర్షియన్, సురదాన్ అంటే.. సుల్తాన్...... తెలుగు భాషలో ఇస్త్రీ పోర్చుగీసు పదం.. ఇంగ్లీషులో.. ఒక్క Breakfast తప్ప, లంచ్, డిన్నర్, సప్పర్ లాటిన్ పదాలు.....మన భాష అంత భాష కాబట్టి ప్రపంచంలోని ఎంతటి కష్టపదజాలమైన మన తెలుగులో సమన్వయపరచవచ్చు అని ప్రొఫెసర్ హాల్డేన్ అన్నారు... అడ్జస్టబిలిటీ, అడాప్టబిలిటీ మనకుంది.... తెలుగును ఇంగ్లీషు ద్వారా నేర్పించండి... ఇళ్లలో మన పిల్లలకు మన రూట్స్.. వేళ్ళేమిటో చెప్పి..... వారికి మన భాష గురించి, మన రూట్స్... వేళ్ళేమో మన సంస్కృతి... పచ్చని ఆకులు మన నాగరికత అని చెప్తూ..... ఈ రెంటి సమన్వయం జరపాలని ప్రార్థిస్తూ... చివరికి ఒక గేయం వినిపిస్తాను..... అయితే ఈ రసమయ కార్యక్రమం గేయంతో ప్రారంభమైంది. శ్రీమతి ప్రభా రఘునాథ్ కర్త కర్తృత్వాలలో... యువతుల సహకారంతో ఆరుగురు గాయనీమణులు కలిసి చేసిన బృందగానం మద్రాస్ మ్యూజిక్ అకాడెమీ స్థాయిలో ఉన్నదని మనవి చేస్తున్నాను... శ్రావ్యంగా శ్రుతిశుద్ధమైన, లయశుద్ధమైన బాణీలో.... అందంగా పాడారు. అంబుజగారు, కల్యాణిగారు, ప్రశాంతి వగైరా... ఇతర మిత్రులు ఎంతో ఉత్సాహంగా శుద్ధంగా అన్నమయ్య గీతాలను పాడి అన్నమయ్యకోసమే కాదు-! ఇంతమంది కోసమే ఆనందం చేకూర్చినందుకు అభినందిస్తూ చివరిగా నా గేయం వినిపిస్తాను.

## ఎవరికీ ఈ సన్మానం ! ఎందుకు ఈ సన్మానం

ఎవరికి ఈ సన్మానం? ఎందుకు ఈ సన్మానం
చెట్టంతటి పేరొందిన ; చిగురుకు ఈ సన్మానం ॥
సింగిరెడ్డి ఇల్లమ్మగ ; కమ్మగ కనిపెంచిన
మాం మాను మొక్కపేటకు : ఈ సన్మానం. ॥
పదుగురు పాతేర్లున్నా ; పదరాని మాయని
మల్లన దున్నిన ఈ ; కోగటి మట్టికి ఈ సన్మానం ॥
ఊర్దూనే విద్యార్థిగ ; ఊపిరిలా పీల్చుకున్న
నాలో తెలుగును మలచిన ; నాల్కకు ఈ సన్మానం ॥
ఇంతపైకి ఎదుగుతున్నా ; ఇంకాపైకెదుగ మని
దీవించిన నా (ప్రి)య ; గురుదేవులకీ సన్మానం ॥
నీయవ్వా, ఒరే ఒరేయూ ; నీళ్ళ నా గొంతుకలో
కవితలు స్వరపరచిన ; హరికథలకు ఈ సన్మానం ॥
ఏ ఋతువైనా నరాల ; తీగలను బిగసుకుని
ఏటి పాయలా ఉరికే ; పాటకు ఈ సన్మానం ॥
సముద్రాలలో గీచిన ; సరిహద్దులు చెరిపివేసి
మనుషులు ముడివేసిన ; నా మాటకు ఈ సన్మానం ॥
అనుభవాల వెన్నముద్ద ; అరగించిన నా
మనసుకు జోహారంటూ ; నారాయణరెడ్డికి ఈ సన్మానం ॥
పేరేమో సింగిరెడ్డి ; నారాయణరెడ్డి గారి
కులాల కీళ్ళు విరిచే ; నా కలానికి ఈ సన్మానం ॥

—

ఈ సన్మాన కార్యక్రమము అయిన తరువాత కుమారి రాజరాజేశ్వరి రామనాథన్ గారి కూచిపూడి, భరతనాట్య నృత్యప్రదర్శనలో, ఆ తరువాత వందన సమర్పణలతో ఈ నాటి కార్యక్రమం జయప్రదంగా ముగిసింది.

—

# MADRAS SARI CENTER INC.

35-62 73rd Street, Jackson Hts., NY 11372
TELEPHONE: (718) 565-1202
By

**PADMINI KRISHNAMURTHY**

*Stockist in:*

- Kanchipuram & Dharmavaram Sarees
- Beautiful Japanese Polyester Sarees
- Corals, Jade, Pearls, Crystals etc.
- 24K Gold Coins, Bars, Bangles & Chains
- 22K Gold Jewellery—All Kinds

(Next to Udupi Restaurant)

## *The Fastest Way For Your Savings To Grow...*

### Earn highest interest

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non Resident (FCNR – US dollars or pounds sterling) or Non Resident External (NRE – rupee) accounts.

### Fast, efficient service

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

### It's easy to bank with SBI

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

### You can benefit by banking with SBI

* No income, wealth or gift tax in India
* Low minimum balances; no service charges to maintain account
* Deposits fully repatriable in dollars
* Loans freely available against fixed deposits
* Earn interest from day of deposit

CALL TOLL-FREE 1-800-227-4309

**STATE BANK OF INDIA** where your money grows fast

**NEW YORK:** 460 PARK AVE. (57TH ST.) NEW YORK, NY 10022 • (212) 735-9600
42-08 MAIN STREET, FLUSHING, NY 11355 • (718) 445-3900
**LOS ANGELES:** 707 WILSHIRE BLVD., SUITE 1995, LOS ANGELES, CA 90017 • (213) 623-725(
**CHICAGO:** 19 LASALLE STREET, SUITE 200, CHICAGO, IL 60603 • (312) 621-1200

## TWENTY QUESTIONS OF THE MONTH BY ANUPAMA KATTOJU (20 YRS) MAHWAY, NJ

1. Who came up with the theory that the earth was round and not flat?
2. Who came up with the theory that the earth revolved around the sun?
3. Who is said to be the Father of Medicine?
4. Who is said to be the Father of Biology?
5. Who discovered that matter was made up of atoms?
6. Who is the founder of Geometry?
7. Who is the founder of Physics?
8. In which country did democracy originate?
9. What are the two types of sculptures?
10. How many types of columns are there?
11. What are the different types of columns named?
12. Who was responsible for building the Parthenon?
13. What is an amphora?
14. What is Alexander the Great's native country?
15. Who was Alexander the Great's tutor?
16. Waht city in Greece did Alexander the Great Conquer?
17. What countries did Alexander the Great conquer?
18. In what year did Alexander the Great die?
19. In what country the first olympics held?
20. What is the capital of the country in question 19?

(Answers on Page....39....)

*************************************************************************************








**We bring you 78 years of service.**
**Dedication and Experience...**
**...We bring you our image —**

We bring you the experience and growth of 78 years of Banking Services.

The image that is solid, sincere and diversified with worldwide network of 60 Overseas branches/offices located over 14 countires spread out all over the continents. We have a wide network of about 1900 branches all over India.

The bank has thus over the years acquired an excellent national standing and an International status. We believe our success and image speaks for itself.

Please call for further information:

**Bank of Baroda**
(A Govt. of India Undertaking)

One Park Ave., New York, New York 10016
Phone: (212)578-4550

**Services:**
1. Deposits at Competitive Rates
2. Financing of International Trade
3. Foreign Exchange
4. Remittances to India and Other Countries.

Member FDIC

# KAMALA ENTERPRISES

## INDIAN GROCERY STORE

(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901
(201) 246-8262
Y.S. MURTHY

*Full line of Indo-Pak & West Indies Grocery
*Jewelry (Semi-Precious Stones, Crystals etc.
*Sarees, *Video Movies, Telugu, Tamil, Hindi, Malayalam, English - Rent from $1.00 a day
*Fresh Vegetables every week including

$$ CHECK SALE PRICES ON SELECTED ITEMS $$

OPEN SEVEN DAYS A WEEK
RAIN OR SHINE
STORE HOURS:
8:00 A.M. TO 8:30 P.M.

Century 21 — REALTOR — MLS

ANN CAIAZZO REALTY, INC.
1525 HIGHWAY 1 SOUTH
NORTH BRUNSWICK, NEW JERSEY 08902
Business (201) 246-2220
Residence (201) 297-7422

FOR YOUR EVERY REAL ESTATE NEED

* Buying a home
* Selling a home
* Commercial and Investment Property
* Relocation assistance

**MURALI B. MANIKONDA**
Sales Associate

*Each Office is Independently Owned and Operated*

## LAKSHMI PALACE

HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

★ SAREES
★ GROCERIES
★ COSTUME JEWELREY & SEMI-PRECIOUS STONES
★ 110 / 220 VOLTS SMALL APPLIANCES

VIDEO MOVIE RENTAL IN HINDI, TELUGU, TAMIL, MALAYALAM, KANNADA, PUNJABI, GUJRATI & BENGALI

VIDEO RENTAL OF MOVIES BY MAIL

24 kt GOLD BARS, BANGLES, COINS & CHAINS
STORE HOURS: WEEKDAYS 5 - 8 P.M., SAT. 12 - 6 P.M.
SUN. 12 - 5 P.M

(201) 227-3564

**WITH BEST COMPLIMENTS FROM**

*DR.PRASAD R.GUDAVALLI*

*AND*

GOOD CARE NURSING AGENCY

SUITE 1412, 1 Hanson Pl
BROOKLYN, N.Y. 11243

(718) 622-4300

# భయమా నీకో నమస్కారం

ప్రవీణ్ చక్రవర్తి




అది ఆరో నెల. ఆరో తారీఖు. అర్థరాత్రికి అతి చేరువలో వుంది.

అప్పుడు దాదాపు అర్థ ప్రపంచం మైమరచి 'నిద్ర' అనే మత్తులో మునిగివుంది.

మరో అర్థ ప్రపంచం రానున్న పన్నెండు గంటల్లో ఈ స్థితికి వచ్చే ప్రయత్నంలో వుంది.

టౌన్ లిమిట్స్‌ను దాటి వుంది కాబోలు. అందుకే ఆ ప్రాంతంలో అక్కడక్కడ వున్న ఏ స్ట్రీట్ లైట్ కూడా తమ విధులను నిర్వర్తించడం లేదు. కొన్ని లైట్లు ఆదమరిచి నిద్రపోతుంటే, మరికొన్ని ఎప్పుడు కోమాలోకి వెళ్ళాయో అంతుపట్టడం లేదు.

వచ్చే ఎన్నికలలోనైనా మరో జన్మను చూడమా? అంటు న్నాయి రోడ్డు కటువైపు, ఇటువైపు మంత్రిగారిచే ప్రారంభోత్సవం చేయించుకున్న వనమహోత్సవపు చెట్లు.

అందులో ఏకాకి జీవితాన్ని గడుపుతున్న ఒకే ఒక ఇల్లు.

ఆ ఇంటినే ఆనుకొనివున్నట్టు కనిపిస్తుంది ఓ వేప చెట్టు. సరిగ్గా ఆ వేప చెట్టు కొమ్మ ఆ ఇంటి కప్పని ఆనుకుని వుంది.

అంత చీకటిలో కూడా ఏదో దృశ్యం కనిపిస్తుం దక్కడ. చీకటి దట్టంగా వున్నప్పటికి ఆ దృశ్యంలో వున్న ఆ ఆకారం స్పష్టంగా కనపడడం చిత్రంగా వుంది.

ఆ ఆకారం ఎలా వుందంటే రెండు చేతులూ, రెండు కాళ్ళూ వేరు వేరుగా ఎవరో లాగి శిలువకు కట్టేశారని అనిపిస్తుంటుంది. అయితే ఉలుకూ పలుకూ లేదు.

అదేమో ఆరోజు కంటికి కనిపించే అస్తబిస్తు నక్షత్రాలు కూడా చీకటికి జడిసి మబ్బుఛాయన దాక్కున్నాయి.

కాలంతోపాటు పరిగెత్తలేక నిర్మాణం మధ్యలోనే నిలిచిపోయిన ఆ నివాసం నిర్మానుష్యంగా వుంది.

దీనికి సమీపంలోనే నల్లచెరువు, చిట్టడివి.

చిట్టడివికి ఆనుకొని మృత్యుశైతల్యం ఆవరించిన శ్మశానం.

ఉన్నట్టుండి వేపచెట్టుపై వృక్షఆకారం ఏవో కదలికలు చేస్తోంది. ఈదురుగాలి వీచే తీరు చూస్తుంటే ఏవో భయానక రాగాలు గుర్తుకొస్తున్నాయి.

అధిక పీడనంతో వీస్తుందేమో గాలి తలుపు సందుల్లోంచి సైతం జొరబడుతోంది. గదిలో ఓ మూలగా ఆజానుబాహుడైన ఆంజనేయస్వామిని ఓ ఫ్రేములో అద్దం క్రింద బంధించి వుంచారు.

అంతవరకు తనదే పై చేయి అనుకుంటున్న ఆ చిన్న వెలుగును చీకటి హస్తగతం చేసుకుంది.

ఇంతకు ముందెన్నడూ ఇటువంటి వాతావరణం అలముకొలేదు ఆ ఇంట్లో.

ఏడ్చీ ఏడ్చీ కళ్ళూ, ముక్కూ, నోరూ ఏకం చేసుకున్న మూడేళ్ళ బిడ్డ మందంగా గురకతీస్తూ తల్లి ఒళ్ళో దాక్కొని వున్నాడు.

అంతవరకు తిరిగిన అక్కడి ఫేను కూడా ఆగిపోయింది.

అంతవరకు ఏ మూల ఏం వుందో స్పష్టంగా కాకపోయినా కొంచెంగా అయినా తెలిసేది. కాని ఇప్పుడు ఏ మూల చూసినా చీకటే. అంతా చిక్కటి చీకటి.

బయట వాతావరణంలో గాలి మరీ ఉధృత స్థాయికి చేరుకుంది.

మేఘాలు కూడా దట్టంగా అలుముకున్నాయి.

వేపచెట్టు కొమ్మమీద ఆ రూపంలో ఎడమ చేయి మాత్రం గది తలుపువైపు ఏదో సంకేతాన్ని పంపుతున్నట్టు వూగుతోంది.

తలుపు సందులోంచి జొరపడ్తున్న గాలి కందిరీగల రొదలా ఝుమ్మని వీస్తోంది. మరోప్రక్క దోమలు తమదే రాజ్యమన్నట్టు పాపం ఆ పసికందుపై, ఆ తల్లిపై దాడి చేస్తున్నాయి.

దోమలు నిద్రాభంగం చేశాయన్నట్లు కదులుతున్నాడా బిడ్డ.

ఆ క్షణాన నిజానికి ఆమె నిద్రలో మునిగివుంది.

కాని బిడ్డ పడే అవస్థను నిద్రలోంచే గ్రహించింది. ఆమే పల్లవి.

సృష్టిలో దేన్నైనా నిర్వచించవచ్చు కాని- తల్లికి నిర్వచనం చెప్పడం అంత సులభం కాదు.

నిద్రలోనే పల్లవి 'బాబు నవీన్' అంటూ గుండెలకు అన్నుకొంది.

సృష్టిలో తనే ప్రాణం పోసి ప్రసాదించుకున్న ప్రతి రూపాన్ని అనుక్షణం అపురూపంగా చూసుకుంటుంది తల్లి. మాతృత్వం అంటే ఇదేనేమో!

* * *

ఎప్పుడైతే వేపచెట్టుమీది ఆకారం కాళ్ళు కదిలాయో అప్పుడు గదిలోని పల్లవి కాళ్ళు వున్నట్టుండి తిమ్మిరి ఎక్కినట్లయాయి. క్రమేపీ పల్లవి పాదాల్లో స్పర్శజ్ఞానం పోయింది.

పెనుగాలి ప్రభావం వల్ల కాబోలు తలుపులు వాటంతటవే అవే తెరుచుకున్నాయి. చెట్టుమీది రూపంలో ఇప్పుడు తల మాత్రం ఆడుతోంది.

తలుపులు పూర్తిగా తెరుచుకున్నప్పుడు వీస్తున్న గాలిలో మార్పొచ్చింది. గాలి దిశలో కూడా తేడా వస్తూ వుంది.

ఇప్పుడు గదిలో చేరిన గాలంతా తెరుచుకున్న తలుపుల్లోంచి బయటకు పోతోంది.

వేపచెట్టుమీద వున్న ఆకారం 'ఫేన్ కంట్రోలర్'లా పనిచేస్తోందనిపిస్తోంది. ఎందుకంటే జోరుగా వీస్తున్న గాలి దిశను సైతం మరల్చగలిగింది.

ఆ రూపంలో ఏమాత్రం కదలిక ప్రారంభమైనా ఈదురుగాలి దిశలో మార్పులొస్తున్నాయి.

పురాతనమైన ఆ చెట్టు ప్రతి కొమ్మ ఓ లయతో వూగుతుంటే ఆ చెట్టుకున్న ఆకులన్నీ ఆ లయకు తగ్గట్టుగా ఆడుతున్నాయి.

నిజానికి పల్లవిది ఎంతో సున్నితమైన మనస్సు.

కాని పల్లవి ప్రవర్తిస్తున్న తీరు ఆమె మనస్తత్వానికే విరుద్ధంగా వుంది.

గారాల ముద్దు నవీన్‌పై ఈగ వాలినా సహించని పల్లవి నేడు తన కళ్ళ ముందు ఎన్నో దోమలు చీకటిని, ఆగిపోయిన ఆ ఫేనుని ఆసరాగా తీసుకుని ఆ లేత హృదయాన్ని పీల్చుకు తినేస్తుంటే అలా వికారంగా చూస్తుందేమిటి?

పల్లవిలో ఈ విచిత్ర పరిస్థితికి కారణం ఏమిటి?

పకడ్బందీగా గడియ వేసిన తలుపులు వాటంతట అవే ఎవరూ తెరవకుండానే ఎలా తెరుచుకున్నాయి?

ఇంటి కప్పని అనుకుని వున్న కొమ్మమీది ఆ ఆకారం ఉలుకూ పలుకూ లేకుండానే ఏమైనా సంకేతాలు నిజంగా పంపుతోందా?

ఏది ఏమైనా చీకటిలో ఈ ప్రశ్నలకు సమాధానం మాత్రం దొరకలేదు.

* * *

అడుగులో అడుగు వేసుకుంటూ పల్లవి గడప దాటింది సమాధానం కోసం అన్నట్టు.

నవీన్‌కు తోడుగా మిగిలిన పాత గోడ గడియారం పన్నెండుసార్లు ఒకే రకమైన శబ్దం చేస్తూ, తన గొంతు నొక్కే శక్తి దేనికీ లేదని ఛాలెంజ్ చేస్తూ గంటలు కొట్టింది.

పల్లవి ఎప్పుడైతే ద్వారబంధం దాటిందో పొలిమేరల నుంచి వినిపించింది ఏదో పిలుపు.

పల్లవి ఇప్పుడు వేప చెట్టు క్రిందకు వచ్చి సరాసరి ఆ ఆకారం కాళ్ళ క్రింద వుంది.

చెట్టుమీది ఆ ఆకారం తన విధులను సక్రమంగా పూర్తి చేసిందనేమో కదలికలను కంట్రోల్ చేసుకుంది. కదలికలన్నీ మాయమయినట్టున్నాయి.

ఇప్పుడు పల్లవిలో వేగం, ఉద్వేగం పెరిగాయి. సుమారు ఓ ఫర్లాంగు దూరం పోయిన పల్లవి వున్న ట్టుండి చిట్టడివి వైపుకు వెళ్ళింది.

పల్లవి అంత దూరాన్ని అతి తక్కువ వ్యవధిలో చేరుకుంది. అక్కడి ప్రదేశమంతా రూపుకట్టిన విషాదంతో నిర్మానుష్యంగా శిథిల స్మృతిలో వుంది. దాదాపు ఆ ప్రాంతమంతా కటికి చీకటితో మునిగి వుంది.

ఇంకా కొంచెం దూరంలో మాత్రం ఓ పెద్ద మర్రి చెట్టు కనిపిస్తోంది. అంత పెద్ద మర్రి చెట్టుని పల్లవి ఎప్పుడూ చూడలేదేమో!

మళ్ళీ ప్రారంభమైంది పెనుగాలి ఉధృతంగా. పల్లవిలో వేగం మరీ పెరిగింది. గమ్యం అతి దగ్గర్లో వుందని కాబోలు. మర్రిచెట్టు వూడలు అనేక ఆకారాలుగా వూగుతున్నాయి.

ఎప్పుడైతే పల్లవి మర్రిచెట్టు క్రింద కొచ్చిందో — హఠాత్తుగా ఈదురుగాలి ఎక్కడికక్కడే ఆగిపోయింది.

అంతే అంతవరకు ఏదో మత్తులో నడిచివచ్చిన పల్లవి ఒక్కసారి మామూలు లోకంలోకి వచ్చింది.

తన చుట్టూ వున్న ఆ వాతావరణాన్ని చూసి భయంతో నిశ్చేష్టురాలైంది. పల్లవిలో ఆయాసం పెరుగుతోంది. ఎందుకో అంతరాత్మ హెచ్చరిస్తోంది కూడాను.

మంచంమీద వెల్లకిల్లా పడుకుని వున్న నవీన్ స్పష్టంగాకనిపిస్తున్నాడు పల్లవికి. అంతే అంతఆయాసం, భయంలోనూ నవీన్‌ను ఎలా చేరుకోవాలనే ధ్యాస తప్ప — మరేం తోచడం లేదు. నవీన్ ఆలోచనే తన మెదడును తినేస్తోంది.

గుండెల్లో దడ విపరీతంగా చోటుచేసుకుంటోంది. ఒళ్ళు వున్నట్టుండి చల్లబడుతూ వుంది. నాలుక పిడచ కట్టుకుపోతోంది.

అంతవరకూ తన శరీరం అదుపు తప్పిందని తను తెలుసుకునే సరికి — తను ఎంత భయానక పరిస్థితిలో వుందో అర్థం అయిందామెకు.

పల్లవి సుకుమారమైన పాదాలలో ముళ్ళూ, రాళ్ళూ మేకుల్లా దిగిపోయాయి. దూరంగా ఎవరో ఏడుస్తున్నట్టు వుంది. ఔను — మళ్ళీ అదే ఆర్తనాదం. పల్లవి చెవులు ఆ శబ్దానికి ప్రకంపిస్తున్నాయి. అంతవరకు తల వంచుకునివున్న పల్లవి హఠాత్తుగా ఆకాశంలోకి చూసింది. అంతే ఆకాశం వున్నట్టుండి కట్టలుగా క్రింద కొస్తున్నాయి. మరుక్షణం పల్లవి ఒంట్లో నీరంతా నవరంధ్రాల నుంచి వెలుపలకు వచ్చేసింది. దానికితోడు చెమట తనను ఓ మంచు శిలలా తయారుచేసింది.

** ** **

అక్కడ చెట్టుమీద ఆ ఆకారంలో ఎడమ చేయి మాత్రం పైకి లేచింది. చెట్టు మీదుగా వీస్తున్న గాలి యథావిధిగానే తలుపు సందుల్లోంచి వీచింది. నవీన్ గాలి తాకిడికి కాబోలు ఉలిక్కిపడ్డాడు.

ఇదంతా స్పష్టంగాకనిపిస్తోంది. శ్మశానంలో ఇరుక్కుపోయిన పల్లవి అనుకోకుండా మరల ఆకాశాన్ని చూసింది. చెప్పరాని విహ్వలత ఎక్కువవుతోంది. భయం పెరిగింది. బలంగా కళ్ళు మూసుకుంది.

అయినా ఏదో కనిపిస్తోంది.

వెంటనే ఎటూ చూడకుండా ముఖాన్ని చేతుల్లో దాచుకుంది. ఇప్పుడు ఏది కనిపించకపోయినా ఏదో వినిపిస్తోంది...

అదేదో ఆర్తనాదం!

అంతలో తన మీద ఎవరో చేయి వేశారు. అంతే హడలిపోయిన పల్లవి గొంతు చించుకుని అరవబోయింది.

"ఏ... ఏ... ఏ... ఏవ్వ్... ఏవ్వ... ఏవం..."

తడారిన గొంతులోంచి ఏ మాటా బటయకు రావడం లేదు. ఎంత గట్టిగా ఏడుస్తున్నా తన ఏడుపు తనకే వినపడ్డంలేదు. కృంగి కృశించిపోతున్న పల్లవికి శ్మశానంలో ఆ భయం..నీడ మీదకు చూస్తున్నట్లుంది.

ఏది ఏమయినా ఒంట్లో శక్తినంతా కూడదీసుకుని గట్టిగా అరవడానికి ప్రయత్నిస్తోందామె.

మెల్ల మెల్లగా తన మాటలు తనకే వినిపిస్తున్నాయి.

న్... న్న్... న్న్... న్న్... న్నవ్... న్నవ్వ్... న్నవీ...

నవీన్... అనగానే దిక్కులన్నీ ప్రతిధ్వనిస్తు న్నాయి. అంతవరకు తదేకంగా ఏ చలనం లేకుండా కొమ్మన నిలిచిన నల్లకాకి "ఉఫ్"మంటూ ఎగిరి పోయింది.

పడగ విప్పి అంతసేపు కూర్చుని వున్న నల్లని త్రాచు చడీచప్పుడూ లేకుండా మర్రిచెట్టు పొదలోకి జారి పోయింది. ఆకాశంపై శవాలన్నీ అలా అలా మళ్ళీ చీలికైన ఆకాశంలోకి వెనక్కి వెళ్ళిపోతున్నాయి.

గడ్డ కట్టిపోయినా తనగొంతు మెల్ల మెల్లగా వినిపిస్తోంది! కోల్పోయిన ఉష్ణో గతను శరీరం తిరిగి పుంజుకుంటోంది.

ముఖం మీద నుండి జారిన జలబిందువులే పల్లవి గొంతు నుండి కొన్ని మాటలను పెగలనిచ్చాయి. పెగుల్చుకున్న గొంతులోంచి మళ్ళీ ఏదో వినిపిస్తోంది. ఈసారి స్పష్టంగా అరవగలుగుతోంది.

నవీన్... నవీన్... నవీన్... నవీన్... నవీన్...

నవీన్... నవీన్... నవీన్... నవీన్... నవీన్...

ఉలిక్కిపడి లేచేసరికి గదిలో వున్న సన్నని వెలుగులో తన ప్రక్కనే ప్రశాంతమైన నిద్రలో వున్నాడు నవీన్. నవీన్ ముఖం హాయిగా నిద్రా సుఖాన్ని వెదజల్లుతోంది.

తను కంటున్న కల నుంచి తేరుకున్న పల్లవికి వాస్తవం కనిపించేసరికి కళ్ళు పూర్తిగా మంచు ముక్కలైపోయాయి.

తన నిస్సహాయతకు తనే సానుభూతి చూపించు



# ఆకిటి

## జె. శ్యామల

రోడ్డు మీద అన్యమనస్కంగా నడుస్తున్నాను. ఏవేవో ఆలోచనలు చెదపురుగుల్లా మెదడును తినేస్తున్నాయి. ఈ ఆలోచనలకు ఒక అర్థం పర్థం వుండదు. పక్కనే కనిపించిన ముష్టివాడి గురించి కొంతసేపు, అంతలోనే రెండ్రోజుల్లో వచ్చే ఆదాయం, ఖర్చుగురించి మరికొంతసేపు ఎక్కడా నిలకడా, పొంతన వుండదు.

ఇంతలో కాలు ఎత్తి అడుగు వేయబోయే సరికి చెప్పు పుటుక్కున తెగింది. 'ఆరె! ఇప్పుడెలాగ! స్టాండర్డ్ కంపెనీవే కొనుక్కున్నా పట్టుమని నాలుగు నెలలు పని చెయ్యవీ చెప్పులు' చుట్టూ పరిశీలనగా చూశాను. నా కంటికేదో అనింది. హమ్మయ్య! జటిలమైన సమస్య తీరిపోయినట్లు నిట్టూర్చి తెగిన చెప్పుతోనే కాళ్ళీడుస్తూ అక్కడికి చేరుకున్నాను.

అదో లిడ్ క్యాప్‌షాప్, అప్పటికే ఓ అయిదుగురు వ్యక్తులు నిలబడి వున్నారు. చేసేది లేక నా చెప్పును కూడా ముందుకు తోసి అక్కడే నిలబడ్డాను. చెప్పులు కుట్టే అతను కంగారులేకుండా తన పని చేస్తున్నాడు.

పక్కనే ఓ ట్రాన్సిస్టర్. ఏవో హిందీ పాటలు వస్తున్నాయ్. దాంతో పాటే అతనూ హమ్ చేస్తున్నాడు. చుట్టూ రకరకాల తోళ్ళముక్కలు, ఓ గుండ్రటి రేకు పళ్ళెంలో సైజులవారీ మేకులు, పక్కనే ఫెవికాల్ డబ్బా, కిందుగా ఓ ఎక్సైడ్ బాక్స్‌లో నీళ్ళు, కొన్ని పాలిష్ డబ్బాలు, బ్రష్‌లు, ఆరేకు బడ్డీలోనే తయారు చేసిన చెప్పులు ఓ వైపు, మరో వైపు రెండు మూడు దేవుళ్ళ పటాలు తగిలించాడు. అందులో ఓ ఫోటో నన్నమితంగా ఆకర్షించింది. ఎవరో గొప్ప దైవభక్తుడు చెప్పులు కడుతున్న దృశ్యం అది. 'ఎవరబ్బా!' 'పోనీ అడుగుదామా! నవ్వుతారేమో!' సందేహం. 'ఎవరయితే నాకెందుకులే. తొందరగా వెళ్ళాలి. ఇంకెంత సేపో!'

అతను ఎవరినీ నొప్పించకుండా ఒక్కొక్క చెప్పు మీద ఓ క్షణం దృష్టి కేంద్రీకరిస్తున్నాడు. ఓ చెప్పు తీసుకొని పాడయిపోయిన మేరకు చెక్కేసి పక్కనపెట్టి మరో చెప్పుకు ఫెవికాల్ రాసి, ఓ పక్కన ఆరబెట్టి, ఇంకో చెప్పుకు నాలుగుకుట్లు వేసి, మరో చెప్పుకు రెండు మేకులు దిగేస్తున్నాడు.

అతగాడు ఒక్కో చెప్పు పట్టుకున్నప్పుడల్లా ఆ చెప్పు తాలూకు వ్యక్తి మొహంలో ఆనందం. తమ పని అయిపోతోందనే ఫీలింగ్. తీరా అది మళ్ళీ పక్కన పెట్టాక నిరుత్సాహం, నిస్పృహాయత.

చివరికి అన్నీ అయినయ్. నా చెప్పునతను తీసుకోబోతున్నంతలో ఒకతను వెహికల్ మీద నుంచి దిగి వచ్చాడు. చెప్పులు కుట్టే అతను లోపలి జేబులోంచి కొన్ని నోట్లు తీసి లెక్కపెట్టి ఇచ్చాడు. అతను మళ్ళీ లెక్కబెట్టుకుని బుక్‌లోరాసి అతని చేత సంతకం పెట్టించుకుని వెళ్ళాడు. సేవింగ్స్ కాబోలు.

నా చెప్పు చకచకా కుట్టిచ్చాడు. అర్ధ రూపాయి బిళ్ళ యిచ్చి చెప్పులో కాలుదూర్చాను. అతను బాగు చెయ్యాల్సిన బూటేదో తీసుకుని పని మొదలెట్టాడు. నాకతన్ని చూస్తే ఈర్ష్య వేసింది. తన పనేమో, తనేమో, ప్రశాంతమైన జీవనం! అక్కడ్నుంచి మనిషిని కదిలానే కానీ ఆలోచనలు మాత్రం అతని చుట్టూనే పరిభ్రమిస్తున్నాయి.

ఆ రోజు నుంచి ఆ రోడ్డు మీద కెళ్ళినప్పుడల్లా కొంతసేపు ఆ పక్కనే నిలబడి అతణ్ణి పరిశీలించడం అలవాటయింది. అలా చూస్తున్నప్పుడు మనసులో చికాకంతా మాయమయ్యేది.

ఓ రోజు కావాలని కాస్త పాడయిన బూట్లుంటే కవర్‌లో వేసుకుని బయల్దేరాను. అతను వాటిని చూసి, "కొంచెం టైం పడుతుంది. రేపొచ్చి తీసుకుంటారా" అన్నాడు.

"పర్వాలేదు. అందరివీ అయ్యాకే కుట్టు" అంటూ ఆ పక్కనే వున్న పెద్దరాతి మీత సర్దుకుని కూచున్నాను.

రకరకాల మనుషులు, రకరకాల చెప్పులు. కాలంతో పాటు అతని చేతులు వేగంగా కదులుతున్నయ్. అందరూ వెళ్ళి పోయారు. అతడు నా బూట్లని చేతుల్లోకి తీసుకున్నాడు. "శానా ఆలీశమయిపోయింది సార్!" అని అతడంటుంటే బదులుగా చిన్నగా నవ్వాన్నేను.

ఇంతలో ఓ ముష్టివాడు వచ్చాడు. చెప్పులు కుట్టే అతను "దా! తాతా!" అంటూ ఆదరంగా ఆహ్వానించాడు. లోపల్నుంచి ఓ చెప్పుల జత తీసి "వేసుకుని చూడు" అంటూ వాటిని ముందుకు నెట్టాడు. ఆ ముసలి ముష్టివాడు చెప్పులు తీసుకుని వేసుకున్నాడు ఆనందంగా.

—"పది కాలాల పాటు సల్లగా వుండు బాబూ నిజం చెప్పాలంటే కాలికి చెప్పులేసుకుని ఎన్నేళ్ళయిందో" అన్నాడు.

"చెప్పుల్దేముంది లే తాతా! చేతిలో పనేగా" అన్నాడు.

ఆ ముష్టివాడు దండం పెట్టి వెళ్ళిపోయాడు.

నాకు ఆశ్చర్యం, ఒకలాంటి ఆనందం కలిగాయి. ఆ క్షణంలో విరిగిన చెప్పుల్నీ, బూట్లనీ సైతం భద్రంగా దాచి 'పావలాకైనా సరే!' అమ్మి సొమ్ము చేసుకునే సంఘటనలు గుర్తొచ్చినాయ్.

'నాగరికంగా పైకి కన్పించే మన ప్రవృత్తి ఎంత అనాగరికమైంది' అనుకున్నాను. ఆ క్షణంలో అతను హిమాలయమంత ఎత్తులో, ఎంతో సుందరంగా వున్నట్టు, నేను మరుగుజ్జులా పాతాళంలోకి దిగబడుతున్నట్టు నాలో ఫీలింగ్.

నిశ్శబ్దంగా లేచి నుంచుని ముందుకు కదలబోయాను.

"సార్! సార్! మీ బూట్లు రెడీ. ఇప్పుడే తీసుకెళ్ళొచ్చు" అతను గబాగబా, గట్టిగా అన్నాడు.

జేబులోంచి ఓ అయిదునోటు తీసి అతనికిచ్చి "ఈ బూట్లు కూడా ఎవరికైనా ఇచ్చెయ్" అన్నాను.

అతను నా వంక ఆశ్చర్యంగా, వింతగా, నమ్మలేనట్లుగా చూస్తుంటే అది నా ప్రవర్తనలోని అసహజతను ఎత్తి చూపిస్తున్నట్లుగా తోచింది. మనసులో ఇరుకుగా, ఇబ్బందిగా వుండి హడావుడిగా అడుగు ముందుకేశాను. అతని చూపుల్నుంచి తప్పించుకున్నాననుకున్నానే కాని ఆ చూపులు నన్నింకా వెంటాడుతూనే వున్నాయి.

### గాంధి పుట్టిన దేశం

ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు వుండవు  
ప్రభుత్వ రేషన్ షాపులో సరుకులు వుండవు  
ప్రభుత్వ ఖజానాలో డబ్బులు వుండవు  
ప్రభుత్వ సారాయి దుకాణంలో 'నో స్టాక్' బోర్డులు వుండవు!

\- ఏనుగు కిశోర్ బాబు

### అవినీతి

రాజకీయ క్షురకులు  
వాగ్దానాల మొండికత్తులతో గీసేకొద్దీ  
వ్యవస్థా దేహానికి నిద్దర్లో పెరిగే గడ్డం!!

—చల్లా రామఫణి

---

భయమా ... ముగింపు

కుంది పల్లవి. నవీన్‌ను ఒక్కసారి వాటేసుకుంది.

మంద్రంగా గురకతీస్తున్న నవీన్ ఉలిక్కిపడ్డాడు. అయితే పల్లవి తాకిడికి ఇట్నుంచి అటు తిరిగి, ఇటు తిరిగి నిద్రలోకి జారాడు.

మూర్తిలేని తొలిరోజు ఇంత భయానకంగా గడుస్తుందని ఊహించలేదు పల్లవి. మూర్తి వుండి వుంటే పెందరాళె నిద్రపోయే నవీన్ ఆ రోజు ఎంతకీ నిద్రపోక పోయేటప్పటికి నిద్రపుచ్చడంకోసం చెప్పిన బూచాడి కథ తననే భయపెట్టడం తలుచుకుని సిగ్గుగా 'భయమా నీకో నమస్కారం' అంటూ అటు తిరిగి నవీన్‌పై చెయి వేసి పడుకుంది.

గదిలో వున్న జీరో వోల్టుల బల్బు, రెక్కల ఫేను మామూలుగానే తిరుగుతున్నాయి. ప్రాచీన గడియారం తన విధిని సక్రమంగా నిర్వహించుకుంటూ ఈసారి ఒకే గంట కొట్టింది.

ఇంటి కప్పుమీద గడ్డితో చేసిన పాత దిష్టి బొమ్మను తెల్లారిన వెంటనే ఎలాగైనా తీయించివేయాలని అనుకుంటూ నిద్రలోకి జారింది పల్లవి.

### DIFFERENT COLOR

Salt & Pepper Go Together  
So Should People........  
Of Different Color  
Because They Have Blood..  
That Is Of The Same Color.

... Anupama Kattoju (20Yrs.)  
Mahwah, New Jersey

# WHY GO TO INDIA

## WHEN YOU HAVE THE BEST TEACHERS TO TEACH BHARATANATYAM, KUCHIPUDI AND OTHER CLASSICAL STYLES



*CLASSES CONDUCTED BY*

## SUDARKODI PADMA RAMANATHAN & RAJA RAJESWARI

*THE UNIQUE MOTHER AND DAUGHTER TEAM*

(DIRECTORS - PADMALAYA DANCE CENTER, MADRAS)

**CLASSES AT:**

**STATEN ISLAND**
**BROOKLYN**
**JAMAICA ESTATES**
**&**
**NEW JERSEY**

**FOR FURTHER INFORMATION:**

**PLEASE CONTACT:**
**(718) 494-0119**
**(201) 464-4159 (N.J.)**



## ఆడమనసు

"అరె ఎవరూ ప్రసూనగారా! రండి... రండి... ఏమిటి యివాళ సూర్యోదయం తూర్పునే జరిగిందా?" ఆశ్చర్యంగా, ఆదరంగా లోనికి తీసుకు వెళ్ళాడు ఆనందరావు.

అబ్బాయిని బయటికి పంపి స్వీట్లు, డ్రింకులు తెప్పించాడు. ఓ వి.ఐ.పి.కి జరగాల్సిన మర్యాదలతో ప్రసూనకు జరుగుతోంది.

అరగంట ముందుగానే అక్కడికి వచ్చిన మాలతి మనసులో కలకలం రేగింది.

మాలతి, మాధవరావులు ఎంతోకాలంగా సాగిస్తున్న స్నేహం కనీసం వారం రోజులకొకసారయినా ఇద్దరు కలుసుకోకపోతే ఇద్దరికీ ఏదో వెలితిలా అనిపిస్తుంది. అలా తరచుగా మాధవరావు ఇంటికి వస్తుండడంతో ఓ ఫామిలీ ఫ్రెండయి పోయింది అతని ఆఫీస్ కొలీగ్ మాలతి.

వీరి స్నేహానికి మాధవరావు శ్రీమతి కవి సహకారం కూడా తోడ్పడడంతో అరమరికలు లేకుం ఆ ఇంట్లో ఓ మనిషిలా మారిపోయింది మాలతి.

ఇన్నాళ్లుగా ఏ అరమరికలు లేని మాలతి మ ప్రసూన పట్ల మాధవరావు చూపిస్తున్న అమిత మర్యాదకు, ఇంటరెస్టుకు కుతకుతలాడిపోతుంది.

అన్ని మర్యాదలు అందుకుని ప్రస వెళ్ళిపోయింది.

"రావుగారూ! నేనూ వెళ్తానండి..." మలి ముఖంతో అంది మాలతి.

"అరె... అదేమిటండీ... మీరప్పుడే వెళ్ళిపో ఏమిటి? అసలు మిమ్మల్నివాళ ఎందుకు పి

తెలుసా! ఇవాళ మీకోసం ఎంతో శ్రమపడి జున్నుపాలు సంపాదించాను. కవితా ఆ జున్ను తీసుకురా!"

"అవును. మాలా! ఉదయం ఈ జున్ను పాలకోసం ఈయన పడ్డ పాట్లు చూస్తే నాకు నవ్వొచ్చిందనుకో... ఆ పాలు ఇస్తారో ఇవ్వరో అని తెల్లవారక మునుపే ఆ గేదె దగ్గర కూర్చున్నారు."

"సర్లేవోయ్! అవన్నీ ఇప్పుడెందుకు. మాలతిగారూ మీకు జున్నంటే ఎంత ఇష్టమో నాకు తెలుసు. అందుకనే కొంచెం శ్రమపడ్డాను ఇవి సంపాదించ డానికి. అబ్బ! ఇవి దొరకడం చాలా కష్టమండి" అంటూ ఆనందరావు ఆప్యాయంగా జున్ను గిన్నె మాలతి కందిస్తుంటే—

"సారీ రావుగారూ! మర్యాదకు... ఆత్మీయతకు [illegible] వున్న తేడాను గమ[illegible] మిమ్మల్ని అపార్థం [illegible]సుకున్నాను. మనసులోనే క్షమాపణలు చెప్పుకుంది మాలతి ఆ ఆత్మీయతకు కరగిపోతూ. *

తొత్తడి గణపతిరావు

## తొందరపాటు

వారం రోజుల క్రితం క్యాంపు కెళ్లి తిరిగి వస్తున్నాడు శ్యామలరావు. ఆమడ దూరంలో వుండే ఇంటి వైపు చూశాడు. అప్పటి వరకూ వెలుగుతున్నలైటు ఆరిపోయింది. ఇంత అర్ధరాత్రి వేళ లైటువేయాల్సిన అవసరం ఏంటబ్బా! అనుకుంటూ చిన్నగా అడుగులో అడుగు వేస్తూ నడుస్తున్నాడు. మనస్సులో ఏదో అనుమానం. కానీ ఈ వయస్సులో ఆ అనుమానానికి తావు లేదు. అయినా శ్యామల అలాంటి వ్యక్తి కాదు. కానీ మూడు రోజుల క్రితం చూసిన సినిమా అతని మనస్సు శంకించేలా చేస్తోంది. మెల్లగా చప్పుడు కాకుండా గేటు తీసి, మళ్లీ గేటు వేసి లోనికి నడిచాడు. ఎంతైనా మగాడు కాబట్టి కిటికీ దగ్గర ఓ చెవుపెట్టి నిలబడ్డాడు. లోపలి నుండి ఏదో గుసగుస అస్పష్టంగా వినపడుతోంది. చెవులు పెద్దవి చేశాడు. ఆ ఆడగొంతు బాగా పరిచయం వున్నదే. మరి మరో వ్యక్తి ఎవరు? శ్యామలరావు నిగ్రహం కోల్పోయాడు. తలుపుపై గట్టిగా బాదుతూ "శ్యామలా... శ్యామలా..." అంటూ అరిచినంత పనిచేశాడు. అప్పుడే మగత నిద్రలోకి జారుకుంటున్న శ్యామల భర్త అరుపులకి దిగ్గున మేల్కొని డాబాపై నుండి క్రిందికి దిగి వచ్చింది. భర్త వాలకం చూసి, "ఏంటండీ! ఏమైంది?" అంది కళ్లు నులుముకుంటూ.

"అబ్బే ఏం లేదు... ఎంత పిలిచినా పలకక పోతే..." అన్నాడు శ్యామలరావు.

"అదా... అమ్మాయి, అల్లుడుగారు వస్తే నేను డాబా మీద పడుకున్నాను. అందుకే పిలిచినా విన్పించ లేదు" అంది గిరిజను లేపుతూ.

"ఎప్పుడొచ్చారు?" అడిగాడు తన తొందర పాటుకు మనస్సులోనే నొచ్చుకుంటూ.

'ఈ రోజు సాయంత్రం" అంది శ్యామల లోనికి నడుస్తూ. భార్య వెనుక పిల్లిలా లోనికి నడిచాడు శ్యామలరావు

—ఎస్.బాలు

## పొడుపుకథలు .... బంగారు సరోజినీదేవి EAST HILLS, NEWYORK.

1. విత్తనం చిన్నది - విచారం పెద్దది.
2. ఆకు లేని పంట
3. తెల్లటి మడిలో నల్లటి విత్తులు. చేతిలో దున్నడం నోటితో చల్లడం.
4. ముక్కు వెంకన్న కథ మూలకు విప్పిచెప్పు
5. ఓరోరన్నా! నీ వళ్ళంతా ముళ్ళురా, ఆకుపచ్చ రంగురా నీ కండంతా చేదురా....
6. అడవి మ్రానున పుట్టి సముద్రపు ఒడ్డున మేతమేసి, నెల్లూరికి చీటి వ్రాసి నడుస్తాడు ధర్మరాజు
7. దేహమెల్ల కండ్లు, దేవేంద్రుడు కాడు, నర వాహన మెక్కి నడిచి పోడు. నిండు ప్రాణముతో కోళ్లను చంపు.. దీని భావము తెలుపవలె.
8. బండి ఎక్కేడు, గుర్రం ఎక్కేడు, నడవని బాటలో ఇంటి ముంగిట యిటూ అటూ తిరుగాడుతాడు.
9. పది హేరు కొమ్మల వటవృక్షం - పడితే లేవలేదు.
10. ఇంకొకటి - [illegible] లోకి వస్తుంది

— (జవాబులు 29 వ పేజీలో)

$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$

# TELUGU FOUNDATION OF TANA

ANNOUNCEMENT OF TWO SCHOLARSHIPS BY TANA FOUNDATION
(deadline : May 15th, 1989)

The Board of Trustees of Telugu Foundation of TANA are pleased to announce the establishment of two annual merit scholarship Awards of $ 1,000.00 each to eligible high school seniors. The 1989 Scholarships shall be awarded at the Telugu Association of North America Conference in Houston during July 1989.

Eligibility criteria and the guidelines to be followed, are similar to those used for the National Merit Scholarship Awards.

Additional criteria of demonstrated service to the Telugu ethnic community or propagation of cultural heritage and financial need, may be considered.

Interested students or others may send nominations by contacting your local Telugu organisations' President or one of the following Trustees of Telugu Foundation : Dr Ram Nunna (617) 651 1250 for persons living east of Missisippi; Dr Ramarao Kaza (317) 822 4417 for persons living west of Missisippi; or Dr Jagan Lingamneni, Chairperson of the Scholarship Committee at (312) 957 3314.

$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$

IATA

With Best Compliments From

"For a fare deal ........" dial

"మీ ప్రయాణ సౌకర్యాలకు, వసతులకు మమ్మల్ని సంప్రదించండి. మీ రక్షణే మా కర్తవ్యం"...................

**SKYLINE INTERNATIONAL TRAVEL CORP.,**

307 East 44th. Street Suite 514
New York, N.Y. 10017

*All domestic and International Travel.*
*Prompt and Excellent Service.*
*Competative Air Travel Fares.*

For more information please call:-
Mr.VIVIAN
Chairman

Tel : 212-573-9016
212-370-9392
Telex : (ITT) 4941370
(answer back) SKYLINE



718-899-5959

OPEN SEVEN DAYS A WEEK

# ALI ENTERPRISES

# AUDIO VIDEO OUTLET, INC.

**73-08 37TH AVENUE, JACKSON HTS. NY 11372**

**TV'S, VCR'S, MAJOR APPLIANCES, ETC. (110-220 VOLTS)**

**RETAIL . WHOLESALE . EXPORT**

**MAIL ORDERS EXECUTED PROMPTLY**

BIGGEST EXPORTER OF 220 VOLTS APPLIANCES TO INDIA

SPECIAL DISCOUNTS FOR TFAS MEMBERS

# హనీమూన్

## సత్యవాడ సోదరీమణులు

శ్యామ్ ఆఫీసుకు వెళ్ళేసరికి అతని సహఉద్యోగులంతా తీవ్రంగా వాదోపవాదాలు చేసుకుంటున్నారు. అంతా సీతాపతిని చుట్టుముట్టి ఏదో గొడవచేస్తున్నారు. 'అరే! ఇవేళ వీడు ఇలా దొరికిపోయాడే! కారణం ఏమిటబ్బా?' అనుకున్నాడు.

"ఏరా! పతీ! ఏమిటి సంగతి?" మిత్రుణ్ణి అడిగేశాడు.

"చూడరా! వీళ్ళంతా ఊరికే నన్నాటపట్టిస్తున్నారు". మిత్రుడు తన పక్షమైనందుకు పొంగిపోతూ చెప్పేడు.

"అలా కొట్టిపారేస్తే ఊరుకుంటామా? శ్యామ్ గాణ్ణి చెప్పమను న్యాయమేమిటో"-వాళ్ళలో ఒకడు చొరవగా అన్నాడు.

"వీడు మనకి పార్టీఇవ్వడం తప్పించుకుంటున్నాడురా! మననోళ్ళు తీపిచేయకుండానే గుప్‌చుప్‌గా అత్తవారింటికి చెక్కేస్తున్నాడు..."అలా మరొకరు అనేసరికి విషయం బోధపడిపోయింది శ్యామ్‌కి.

"ఓరినీ! ఇంతేనటరా! ఏంముంచుకొచ్చిందో అని హడలిపోయాను. ఇంతకీ మన పతిగాడు అమాయకుడ్రా! వాడిని ఒదిలేద్దాం. శ్రీమతిని తీసుకొచ్చేక సరాసరి ఇంటిమీదే దాడి చేద్దాం"- శ్యామ్ మాటకి అంతా ఒకేసారినవ్వటం ఆపైన ఎవరిపనిలోవారు లీనం కావటం జరిగిపోయాయి. శ్యామ్ మాత్రం పనిలో పూర్తిగా నిమగ్నం కాలేకపోతున్నాడు. అతని మెదలో ఆలోచనలు జోరీగల్లా రొదచేస్తున్నాయి.'ఏడాది క్రితమే బ్రహ్మచర్యానికి వీడ్కోలుయిచ్చిన పతి ఇప్పుడు నాన్న. అందుకు పార్టీలడిగితే జిడ్డుమొహం పెట్టేడేమిటి? తను పతిగాడిపక్షమై కొలీగ్స్ అల్లరినుంచి తప్పించే సాడు. కాని తప్పు పతిగాడిదే. ఆ మోస్తరుఛాన్సు తననే వరిస్తే ఎగిరిగెంతులు వేయడూ? ఎవరిచేతా అడిగించుకోకుండానే మిత్రబృందమంతటికీ గ్రాండ్ పార్టీ ఇచ్చేయ్యడూ? తనకా శుభఘడియ ఎప్పుడో?' శ్రీమతి చేతి వంట కమ్మగా కడుపారా ఆరగించి వచ్చినా నిస్సత్తువ ఆవరించింది. పైన ఫేను ఫుల్‌స్పీడ్‌లో తిరుగుతున్నా శ్యామ్‌కి చెమటలుపట్టాయి. ఆ 'అదృష్టం, ఆనందం తనకింకా దూరంలోనే ఉండిపోయాయి. తను, స్వర్ణ సగం సగమయి కలిసిపోయి నాలుగేళ్ళు గడచిపోతున్నాయి. అయినా తామిద్దరూ ఇలా స్వర్ణకోరిక తీరేవరకూ కొత్త జంటలా...' నిట్టూర్చేడు. 'మరీ విడ్డూరం స్వర్ణకోరిక! లేకపోతే హాయిగా అమ్మలయి, తమ అనురాగదీపాన్ని కాంతివంతం చేసి పరవశించదూ? 'మిమ్మల్ని నాన్ననుచేసేసేను చూసేరా? శ్రీవారూ!' అంటూ పసికందును తనకందించి మురిపించదూ?' ఓ చిలిపిసరదా...... విచిత్రమైన కోరికగామారింది స్వర్ణలో. ఇంతింతై అంతంతై అన్నట్టు కోరిక వేళ్ళు నాటుకుపోయి, ఆమెకు కాస్త మొండితనాన్ని తెచ్చిపెట్టింది. 'ఇంట్లో ఒక చంటిపాప లేకపోతే నీకుమాత్రం ఏం తోస్తుంది? నేను ఆఫీసుకు వెళ్ళిపోయాక ఒకదానివే ఉండాలిగా' అంటూ భర్త ఆమె మనస్సు మార్చడానికి చెప్పినా చెవిపెట్టలేదు. ఆమె పంతం అలాంటిది.'తన పెళ్ళినాడు స్నేహితురాళ్ళతో అన్నదేమిటి? పెళ్ళయిపోగానే శ్రీవారితో బెంగుళూరు, మైసూరు, హనీమూన్ చెక్కేస్తాను. వాళ్ళుమాత్రం ఎన్నిరకాలుగా పరిహాసంచేసేరు? నేను అలా అనేసరికి.

'ఇవన్నీ బాధ్యతలు మీదపడేదాకా చెప్పేకబుర్లే. సామాన్యుల సరదాలు తీరేది ఊహాలోకాల్లోనే' సీత పెద్ద ఆరిందాలా జీవితాన్ని కాచి ఒడబోసినట్టు అంది.

'ఇదిగో అదిగో అంటూనే దాటేస్తారు. కాస్త వాయిదావేస్తే చాలు అమ్మవై కూర్చుంటావు. చెట్టాపట్టాలూ లేవు హనీమూన్‌లూ లేవు' సీత మాటను మరింత ధృవపరిచింది సుగుణ. కబుర్లమధ్య యథాలాపంగా దొర్లిన ఆమాటలు స్వర్ణలో పట్టుదల పెంచాయి.'ఈ స్వర్ణ [illegible]త బేల కాదు. అంత సులువుగ పరిస్థితులకు లొబడదు. తొలికలయికలోనే శ్రీవారికి తన కోరిక వెల్లడిస్తుంది. దానిని అతడు ఎంతకాలం వాయిదా వేస్తే తను తల్లి కావటాన్ని అంతకాలం వాయిదా వేస్తుంది. ఈ స్వర్ణ మాటంటే మాటే!'తన కొంటెతనాన్ని చూచి అప్పుడు వాళ్ళంతా నవ్వుకున్నారు. కాని ఇప్పటికీ తను ఆపంతం విడిచిపెట్టలేదు. శ్రీమతి పట్టుదల శ్యామ్‌ని కలవరపెడుతూనే ఉంది.'తను ఎలాగైనా స్వర్ణ పట్టుదల నెరవేర్చాలి. అందుకు తను చేయవలసిందల్లా ఒక్కటే. హనీమూన్ ట్రిప్పుకు సరిపోయేటంత డబ్బుకూడ బెట్టడం. రెండేళ్ళుగా ప్రయత్నిస్తూనే ఉన్నాడు. నిత్యావసరాలకు సరి పోయే చిరుద్యోగి సంపాదనతో హనీమూన్...ప్రయాణం ఏమిటో!! శ్రీమతి పట్టుదల? తను ఓవర్‌టైం చేసి, ఇంకా కాస్త టైం మిగిలితే ట్యూషను చేసి...డబ్బు పోగుచేస్తూనే ఉన్నాడు. అది స్వర్ణకు తెలియనివ్వకుండా బ్యాంకులో దాచి పెడుతున్నాడు. ఇంకెంతలే, త్వరలోనే తను భార్య కోరిక తీర్చేస్తాడు. అప్పుడు తండ్రి అయి ఆనందమంతా అనుభవించేస్తాడు...!'శ్యామ్ మనస్సు తేలికపడింది. హుషారుగా రోజులు గడుపుతున్నాడు.

"రేపు శెలవు పెట్టండి, ఆఫీసుకి"

"ఎందుకట?" భార్య కళ్ళలోకి అల్లరిగా చూస్తూ.

"తెలీదేం? పాపం! మన పెళ్ళయి రేపటికి నాలుగేళ్ళు పూర్తవుతాయి. అంతాతెలిసే నాచేత చెప్పించాలని!"

"చెప్పించటమే కాదు. రేపటికి నీకేం మంచి బహుమతి కావాలో అడిగేయ్. చప్పున ఇచ్చేస్తా" ఆమె ముంగురులు తన మునివేళ్ళతో సవరిస్తూ అన్నాడు.

"అడిగి పుచ్చుకొనేది బహుమతి అనిపించుకుంటుందా? మీకు మీరుగానే ఇవ్వండి"

"అమ్మో! జాణవే సుమా! అయితే సరే! రేపే చెబుతా నీకో మంచిమాట. ఇక్కడ కాదు. నీ ఆజ్ఞ ప్రకారం రేపు శెలవు పెట్టి మనం సింహాచలం వెళుతున్నాంగా. అక్కడ, సంపెగల గుబాళింపుల్లో!"

స్వర్ణకు సిగ్గు ముంచుకొచ్చింది. వంటింట్లోకి తుర్రుమంది. నెమ్మదిగా పెట్లోనుంచి బ్యాంకు పాస్ బుక్ తీసి తాను దాచిన మొత్తాన్ని చూసుకున్నాడు. శ్యామ్ కళ్ళు తృప్తితో మెరిసాయి. 'ఇన్నాళ్ళకి-కాదు కాదు ఇన్నేళ్ళకి ఈ సగటుమనిషి తను అనుకున్నది సాధించగలుగుతున్నాడు. మధ్యతరగతి మామూలు మనిషి సాధించగలుగుతున్నాడు. శ్రీమతి కోరిక తీర్చి తను తండ్రి అయితే అమ్మ మనోవేదన మాయమవుతుంది!'తల్లిరూపం మనసులో మెదలగానే అతని కళ్ళల్లో ఆనంద బాష్పాలుచిందాయి.

'మనవడి కోసం అమ్మ ఎంత తపించిపోతోంది. ప్రతి ఉత్తరంలోనూ 'ఏమిరా విశేషం రాయరూ' అంటూ రాసుకొస్తుంది. ఇక తనూ, స్వర్ణ అయితే మౌనం వహిస్తుందిగానీ, తన మనస్సు మాత్రం అమ్మ ఆశయం తీర్చలేనందుకు భారంగా మూల్గుతుంది. ఇంతవరకూ తీరని అమ్మ కోరిక ఇకపై భగవదనుగ్రహం తో తీరిపోతుంది!'స్వర్ణ పిలవడంతో పుస్తకాన్ని మళ్ళీ భద్రంగా దాచేసి వంటింట్లోకి వెళ్ళేడు.

మరునాడు ఆ యువజంట ఎంతో ఉత్సాహంగా ఉంది. స్వర్ణ కొత్తచీరలో కొత్తగా మెరిసిపోతోంది. భర్త కళ్ళకి, స్వర్ణకి శ్యామ్ కొత్త పెళ్ళికొడుకులానే కనిపిస్తున్నాడు. కాఫీ, టిఫిన్ కానిచ్చి ఉభయతారకం అన్నట్టు సింహాచలం బయలుదేరారు. బస్సు ఆగగానే "స్వర్ణా! ఈ రోజు దేముడిని ఏమి కోరుకోవాలో తెలుసా!"

"అదీ మీరే చెప్పాలా! మనం ఎప్పుడూ ఇలా అన్యోన్య అనురాగాలతో ఉండాలని..."

"అదేంకాదు. మనమధ్యకు ఓ బుజిగాడిని..." తరుణం కోసం తనెంత ఎదురుచూసిందని! అసలు తన కోరిక నెరవేరనిదిగానే ఉండిపోతుందేమోనని అప్పుడప్పుడు భయం కూడా కలిగేది. ఎప్పుడూ శ్యామ్ తన మనస్సుని మళ్ళించటానికి పదే పదే ప్రయత్నం చేసేవాడు. తను ఇంత మంకుపట్టు పట్టకపోతే ఇద్దరి పిల్లల తల్లి అయ్యేదేమో ఈ పాటికి. నిజంగానే తనకిప్పుడు విజయగర్వంగా ఉంది!'ఆక్షణం నుంచీ ఒక్క నిముషం కూడా కాలాన్ని వృథావెయ్యలేదు స్వర్ణ. మధ్యాహ్నం వేళ నిద్రపోవటం, పుస్తక పఠనంలో కాలాన్ని కరగించటం అన్నీ మానేసింది. ఇరుగుపొరుగులతో పిచ్చాపాటీ వేసుకున్నా, టి.వి.చూడటానికి పక్కింటికి వెళ్ళినా సమయం వృథా అయిపోతుందనిపించేది. తన మిత్రబృందానికి సగర్వంగా జరగబోయే తన హనీమూన్ ట్రిప్పును గురించి రాసేసింది. తను ఓ నెల రోజులు ఇంట్లో లేకపోయినా వేసవి వెళ్ళిపోతుందని ముందుగానే

లప్పు‌సాలు, ఒడియాలు అన్నీ తయారు చేసేసుకుంది. తను ఊళ్ళోలేనప్పుడు ఇల్లు ఏమాత్రం అశుభ్రంగా ఉండకూడదని, హనీమున్ ట్రిప్పు పూర్తి చేసుకొని తలుపులు తెరిచేసరికి అందాలొలుకుతూ స్వాగతం ఇవ్వాలని ఇంటిని నీటుగా అలంకరించుకుంది. శ్యామ్, 'తనబట్టలు అన్నీ ఉతికి ఇస్త్రీలుచేసి పెట్లో పదిలపర్చుకుంది.

''అబ్బా! ఎన్ని పనులని. క్షణం తీరిక ఉంటేనా'' శ్రీమతిలోని ఈ ఉత్సాహాన్ని చూస్తున్న శ్యామ్‌కి ఆశ్చర్యం కూడా కలుగుతోంది. 'ఈ ఆనందమంతా హనీమున్ వెళ్ళడం కోసమే! ఇక కోరిక తీరినప్పటి సంతోషాన్ని అసలు పట్టగలదా. పిచ్చిస్వర్ణ! ఆనందంలో ఉక్కిరిబిక్కిరి అవుతుందేమో' అనుకుంటూనే టికెట్లు రిజర్వేషను చేసేసాడు శ్యామ్.

ప్రయాణం రేపే. ట్రయిన్‌లో తినటం కోసం హడావిడిగా ఎన్నో ఫలహారాలు చేసింది.'ఇక రేపట్నుంచీ తన శ్రీవారితో!..'ఎంచక్కా ఊహల్లో తేలిపోతున్న స్వర్ణకి ఒకవరు అందించి వెళ్ళాడు పోస్టుమన్. ఆ ఉత్తరం అత్తగారి దగ్గరనుంచే కావటంతో విప్పి చదివింది. ఆమె గుండెలు దడదడలాడేయి. చిరుగాలికి తల ఊపుతూ పులకించే చిన్నారి తరువు ఆ చిరుగాలే ఒక్కసారిగా సుడిగాలిగా మారితే గజగజలాడినట్టు నిలువునా కంపించిపోయింది.

మరొకసారి ఉత్తరాన్ని చదువుకున్న స్వర్ణమెదడు మొద్దుబారిపోయింది. ఆ ఉత్తరాన్ని గంటల తరబడి చేతుల్లో ఉంచుకొని అలానే కూర్చుండిపోయింది. గడియారం నాలుగు కొట్టడంతో అదిరిపడింది.'ఇంకే ముంది. శ్రీవారు వచ్చేస్తారు. ఈ ఉత్తరం చూస్తారు. తన ప్రయాణం మరో వైపు మారుతుంది. తన ఆశలన్నీ నిరాశలవుతాయి. ఇంతవరకూ వచ్చేక తీరని తన కోరిక ఇంకెప్పటికి తీరుతుందని ఆశించాలి. ఐదేళ్ళుగా తనిలా ఎంతో పట్టుదలతో ఉన్న ఈ విషయాన్ని ఇంతటితో మరచిపోవటమేనా?'స్వర్ణకి దుఃఖం ముంచుకొచ్చింది. భోరున ఏడవాలనిపించింది. స్నేహితురాళ్ళు అంతా తన చుట్టూచేరి పరిహసిస్తున్నట్టు అనిపించింది. వాళ్ళకి తన హనీమూన్ ట్రిప్ గురించి గొప్పగా ఉత్తరాలు కూడా రాసేసింది తనేదో ఘనవిజయాన్ని సాధించినట్టు. వాళ్ళన్నదే నిజమవుతుందా? తనకోరిక నెరవేరదా? తను ఓటమిని అంగీకరించవలసిందేనా? వీల్లేదు. అలా జరిగితే ఇన్నేళ్ళ తన పట్టుదల వృథా అయిపోతుంది. ఈ జన్మకిక తనకోరిక తీరే అవకాశమే రాదు!'స్వర్ణ తీవ్రంగా ఆలోచించి ఆ ఉత్తరాన్ని శ్రీవారి కంటికి అందని ప్రదేశంలో దాచేసింది. ముఖాన్ని పౌడరుతో పాటు చిరునవ్వు కూడా పులుముకొని ఆఫీసు నుంచి వచ్చిన శ్రీవారికి స్వాగతమిచ్చింది.

హుషారుగా ఈలపాటలు పాడుతున్నాడు శ్యామ్. 'అతని కళ్ళల్లో ఎంతటి ఆనందం! పెళ్ళైన తొలిరోజులలో చూసిన సంబరం, సరదా ఇప్పుడు అతనిలో చూడగలుగుతోంది. అంటే ఈ హనీమూన్ సరదా తన కంటే అతనికే ఎక్కువ ఉందేమో!'ఆలోచిస్తూనే కాఫీ, టిఫిను అందించింది. గలగలా కబుర్లు చెబుతూ అతనవి కానిస్తున్నాడు. ''స్వర్ణా! ఇన్నాళ్ళకీ మనమిద్దరం ఎంతో అపురూపమైన ఆనందాన్ని పొందబోతున్నాం కదూ? నువ్వు మన హనీమూన్ ట్రిప్పు గడపాలని కోరుకున్న ప్రదేశాలు ఎంత సుందరమైనవో! మనల్ని మనం మరచిపోలేని జీవితంలోని మాధుర్యాన్నంతా ఒక్కసారి చవిచూచే మధురమైన రోజులు నిజంగా ఎప్పటికీ మరచిపోం. ఇవే మన జీవితంలో తీపి గుర్తులు! ఏమంటావ్'' అతని మాటల్లో పారవశ్యం ఉంది. స్వర్ణ నిరుత్తరాలై అతని ముఖంలోకి చూస్తూ ఉండిపోయింది.



'నిజంగానే తను అనుకున్నట్టు ఆనందం లో ఉక్కిరిబిక్కిరి అవుతుందేమో స్వర్ణ- ఏమీ బదులాడలేక పోతోంది. ఉత్త అమాయకురాలు. బేల!'ఆప్యాయంగా భార్యను హృదయానికి హత్తుకున్నాడు శ్యామ్. దంపతులు

మొదట లేపాక్షి తిలకిస్తారు. ఆ సందర్శన పిదప హాయిగా బెంగుళూరు, మైసూరు చూస్తారు.

ఇద్దరూ ట్రయిన్‌లో కిటికీ ముందు కూర్చుని తాము కదలిపోతూ, కదలికలేని పొలాలను, చెట్లను స్థలాలను కదలిపోతునట్లు తిలకిస్తున్నారు.

''స్వర్ణా! చిన్నతనంలో రైలు ప్రయాణం భలే తమాషాగా ఉంటుందికదోయ్. నిజంగానే చేనుతో నిండిన పొలాలు, చెట్లుచేమలు, కొండలు, ఇళ్ళు అవే కదలిపోతునట్లు మనమే స్థిరముగా కదలకుండా ఉన్నట్లు అనిపిస్తుంది కదూ'' అన్నాడు శ్యామ్. ఊ కొట్టి ఊరుకుంది స్వర్ణ.

శ్యామ్‌కి కొంత ఆశ్చర్యం కలిగింది. 'నిన్నతను ఆఫీసు నుండి వచ్చిన దగ్గర నుంచి స్వర్ణలో స్తబ్ధత చూస్తున్నాడు. ఎంతో ఉత్సాహంతో ఆనందంగా పరవశిస్తున్న తలమునకలవుతున్న స్వర్ణ ఒక్కసారి ఇలా మారిపోయింది. ఈ సమయం కోసం నాలుగేండ్లుగా ఎన్ని కలలు కన్నది! తనకోరిక నెరవేరేంతవరకు అత్తగారి మాటను కూడా త్రోసిబుచ్చింది. మాతృత్వపు మాధుర్యాన్ని కూడా చవిచూడనని మంకు పట్టు పట్టింది. మరి ఇప్పుడు ఇలా నిస్తేజంగా ఉండిపోయిందేం?'ఆలోచనలతో శ్యామ్‌కూడా మౌనం వహించేడు.

శ్యామ్‌వైపు కోపంగా చూసింది స్వర్ణ. ''ఇందుకా ఈ మురిపెమంతా. నన్ను కాస్త ఆనందంలో ముంచి మీ కోరిక తీర్చేసుకుందాం అనుకుంటున్నారు. అదేం కుదరదు. కాలం తరిగిపోయినా నాకలలు కరగనివ్వను'' ధృడంగా అంటున్న భార్య చేతిని మృదువుగా పట్టుకున్నాడు.

''నన్నేం బతిమాలనక్కర్లేదు'' స్వర్ణ అతని చేతిని విదిలించుకుంది.

కొంటెగా నవ్వుతూ ''దేవిగారు ఇంత ఆగ్రహంలో ఉంటే యెలా? నేను చెప్పేతీయని మాట ఏంకావాలి?''

''ఏమయితే కానివ్వండి. నాకోరికను మాత్రం సడలనివ్వను, చెప్పేగా!''

''అయితే అది తీరే రోజు చాలా దగ్గరలోనే!''

స్వర్ణ ముఖంలో ఆశా ఆనందం చిందులువేసాయి.

''ఏమిటి? మన హనీమూన్ ప్రయాణమా? ఎలా? తొందరగా చెప్పండి.'' చేయి తనందుకుంటూ ఆత్రంగా అడిగింది.

''అబ్బా! ఇంతసేపూ సత్యభామవయ్యావుగా! ఆగు! ఇక కాస్సేపు నిన్ను ఉడికించే ఛాన్సునాది. దేముడ్ని చూసి, నేను చెప్పిన ప్రకారం నువ్వు ఆస్వామిని కోరుకుంటేనే...బిగిసిన పిడికిలి విడి రహస్యం వెలువడేది''.

''వీా చమత్కారంతో నన్ను చంపుతున్నారు. అలాగే కానివ్వండి. అది మాత్రం ఎంతసేపు కనుక''— మళ్ళీ ఇద్దరూ మెట్లపై కూర్చొని ప్రసాదాన్ని ఆరగిస్తు నప్పుడు ఆప్రస్తావనే వచ్చింది.

''ఇక చెప్పేస్తాలే. పాపం నిన్నెందుకు ఊరించటం'' స్వర్ణ జడలో సంపెంగలు తురుముతూ కొంటెగా అన్నాడు శ్యామ్. స్వర్ణకి ఏదో తీయని అనుభూతి ఆవరించింది. ముగ్ధమోహనంగా భర్త కళ్ళలోకి చూస్తూ అలానే ఉండిపోయింది. శ్యామ్ తన జేబులోని భద్రపరిచిన బ్యాంకు పుస్తకాన్ని స్వర్ణ చేతుల్లో ఉంచాడు.

ఆరోజంతా తీయగా, నిజంగా తొలిరోజులానే ఒక మధురిమలా కరగిపోయింది ఇద్దరికీ.

''అప్పుడే మనం వేసవిలో అడుగుపెడుతున్నాం. తొందరగా టికెట్లు తీసుకోండి. ఆఫీసుకి శెలవు పెట్టండి'' మరునాడు తెలవారుతుంటేనే పతిదేవుడిని

ఆదేశించింది.

"అలాగే ప్రియా. నాకు మాత్రం మనిద్దరం సరదాగా జీవితాంతం గుర్తుండేలా గడపాలని లేదూ? నేనూ ఈ సమయం కోసం ఎదురుచూడకపోలేదు. నీకోరిక మన ఇద్దరికీ ఒక ప్రణయ మధురిమలా ఎప్పుడూ గుర్తుండి పోవాలి సుమా! మనం ముసలి వాళ్ళమైపోయినా ఈ అనుభవం మనలను గిలిగింతలు పెట్టాలి!"

ఆమె మనస్సు ఆనందలోకాల్లో తేలిపోతోంది. 'ఈ తొలి మజిలీ లేపాక్షిలో అడుగు పెట్టేరు. రూం తీసుకొని, విశ్రాంతిగా కొన్ని గంటలు గడిపాక చూడవలసిన ప్రదేశాలకు బయలుదేరారు.

శ్యామ్ తనకి కాపురానికి వచ్చిన రోజే కొనియిచ్చిన చిలకాకు పచ్చవాయిలు చీర కట్టుకుంది. జడలో మల్లె చెండు తురుముకుంది. టాక్సీలో భర్త పక్కన కూర్చుంది. శ్యామ్ ఆమెకు అతి చేరువగా జరిగి, ఆమె జడలోని మల్లెల సుగంధాన్ని ఆఘ్రాణిస్తున్నాడు. 'హనీమూన్‌కి బయలు దేరిన దగ్గరనుంచి ఇతగాడి చిలిపితనం ఎంతని? ఆనందంలో హద్దులే మరచి పోతున్నాడు. పరిసరాలనీ, తమవైపే చూస్తున్న కొంటె కళ్ళనీ గమనించిడేం? తను ముచ్చటపడ్డట్టు తొలినాటి మధురిమలనే చవిచూపిస్తున్నాడు. తనూ చెయ్యి కలిపి ఉంటే వలపు పల్లవించి ఉండేది. ఆ రోజు శ్యామ్ అన్నట్టు ముదిమి వయస్సుకూడా మధురమైన జ్ఞాపకాలనే మిగిల్చిపెట్టేది ఈ హనీమూన్. కాని తనకిప్పుడు అది సాధ్యమా? శ్రీవారి కంట బడకుండా అప్పటి ఆ ఉత్తరాన్నైతే భద్రపరచగలిగింది. కాని ఆ విషయాన్ని తన మనస్సు నుంచి ఆవలికి నెట్టలేకపోతుంది!'

లేపాక్షిలో పవిత్రమైన దేవాలయాలు ఒకటొకటే చూస్తుంటే శ్యామ్ హృదయం భక్తితో పరవళ్ళు తొక్కింది. అక్కడి అపురూప శిల్ప సౌందర్యం అతడిని ముగ్ధుడిని చేస్తోంది. స్వర్ణలో మాత్రం ఏ భావం కనిపించలేదు. ఎందుకో కళతప్పి వెలవెలబోతున్నట్లు తోచింది ఆమె ముఖం.

"చూడు స్వర్ణా! ఇంత అపురూప శిల్పసృష్టి మన ఆంధ్రులదే అనుకున్నప్పుడు ఎంతో గర్వం కలుగుతుంది కదూ"

"అవును" అంది పొడిగా.

శ్యామ్ అయోమయస్థితిలో పడిపోయాడు స్వర్ణ ధోరణికి. 'ఏమిటిలా ఇన్ని అందాలు ఎదురుగా ఉన్నా, స్వర్ణ హృదయం స్పందించదేం? ఏ పార్కులోనో పూల మొక్కలమధ్య తామిద్దరమూ నిలబడితే అదే ఓ బృందావనంలో అనుభూతి చెంది భావకవిత్వం ఒలక బోస్తుంది. ఇంతటి మహత్తర సౌందర్యాన్ని కళ్ళారా తిలకిస్తూ కూడా మనసారా పులకించ లేకపోతోంది. అంటే ఏదైనా బలమైన కారణం ఉండి ఉండాలి...'అతని మనస్సుకూడా అంతుపట్టని ఆలోచనల ఒత్తిడికి గురి అయింది.

రాత్రి పదిగంటలకి తిరిగి రూంకి వచ్చి ఎవరికి వారే అన్నట్టు నిద్రకు ఉపక్రమించారు. శ్యామ్ అయితే కాస్సేపటి తర్వాతనైనా నిద్రలోకి జారుకోగలిగేడు కాని, స్వర్ణకు కళ్ళు మూతలుపడలేదు.

'తను ఇంత ఆశించిన హనీమూన్ ట్రిప్ ఇలా అవుతోందేమిటి? ఆ ఉత్తరమే రాకపోయి ఉంటే ఆనందపుటంచులు శ్రీవారితో కలిసి చూసేది. స్వర్గ సౌఖ్యాలు అందిన అనుభూతి తనను ఆవరించేది. ఎంత ప్రయత్నించినా సరదాగా గడపలేకపోతోంది. ఆ క్షణంలో ఎటూపాలుపోక ఆ ఉత్తరాన్ని దాచేసి బయలు దేరిందేకాని మరుక్షణం నుంచీ కలవరమే మిగిలింది. ఇలాసాగిన ఈ హనీమూన్ తీయని గుర్తుగా మిగులు తుందా? ఈ చేదు దాని వెంట వెనుకాలే తరుము కుంటూరాదూ? తను ఇలా చెయ్యకపోతేనే బాగుండే దేమో? నిజాన్ని కప్పిపుచ్చి తాను సాధిస్తున్నదేమిటి? పెద్ద లైన అత్తమామలకన్న తనకీ విహారాలే ముఖ్యమా? ఒక వేళ జరగరానిదేమైనా జరిగితే...అమ్మో! ఆ తప్పిదం తనది కాదూ!' ఆలోచిస్తూనే మగత నిద్రలోకి జారు కుంది. పెల్లిగ్రాం ఇంటికి వచ్చే ఉంటుంది. అత్తగారికి ఏమయిందో!.. కలత నిద్రలోనే కెవ్వున కేకపెట్టింది.

శ్యామ్ అదిరిపడిలేచాడు.

"అదేం స్వర్ణా! ఏమయింది?" ఆమె మ ట్టూ చేతులువేసాడు.

"కమ్మని కలల్లో తేలిపోవలసిన ఈ సమయంలో..."

"వద్దండీ! మనకు ఇంక ఏకలలూవద్దు. వెళ్ళి పోదాం" అంటూ నిలువెల్లా కంపించిపోయింది.

"అరే! అలావణికి పోతున్నావేం? నాకేమీ అర్థం కావడం లేదు. ముందు ఈ నీళ్ళు తాగు" గ్లాసు అందించాడు.

"మాబామ్మ చెప్పేదిలే! ఎంతో సంతోషంగా ఉన్న వాళ్ళు ఒక్కసారి దిగులుపడిపోయినా, ఇలా నిద్రలో వెర్రిమొర్రి అరుపులు అరచినా, భూతప్రేతపిశాచాలు ఆవరించినట్లేనని"

"అదేం కాదులెండి, నన్ను ఆవరించిన స్వార్థపిశాచం ఇప్పుడే వదిలేసింది. పదండి. మన ఊరు వెళ్ళిపోదాం." భర్త ఒడిలో తలదాచుకొని వెక్కి వెక్కి ఏడ్చింది.

అతని లాలనతో ఊరటపొంది, విషయం భర్త ముందు ఉంచింది.

"పిచ్చి స్వర్ణా! అందుకేనా ఇంతమూడీగా ఉన్నావు. నీలో మంచితనం, నిర్మలమైన మనస్సు నాకు తెలుసు. నువ్వన్నట్టే అమ్మ దగ్గరకు వెళ్దాం."

అత్తగారి సమక్షంలో తప్ప ఆమె మానసిక ఆందోళన మాయంకాలేదు. నెలవలు ఆవిడ సేవలోనే గడిపి తృప్తిగా నిట్టూర్చింది. కోడలు దాదాపు ఓనెల తమ దగ్గరే ఉన్నందుకు ఆవృద్ధ దంపతుల ఆనందానికి మేర లేదు.

శ్యామ్, స్వర్ణా బయలుదేరుతూ వాళ్ళకు పాదాభి వందనం చేశారు. ఆప్యాయంగా కోడల్ని కౌగలించుకొని "మనవడిని ఎప్పుడిస్తావు" అని అత్తగారు ఎప్పటిలానే అన్నా, స్వర్ణమాత్రం ఈ మారు మౌనం వహించలేదు.

"తొందరలోనే మీ కోరిక తీరుస్తా. ఇక మేం వచ్చేదిలేదు. సూడిదలు తీసుకొని కొద్దినెలల్లో మీరే వస్తారు"- బదులిచ్చింది.

అమాటకు తల్లి ముఖం ఎంత వికసించిందో శ్యామ్ మనస్సులో స్వర్ణపట్ల అంతటి అభిమానం ఇనుమడించింది.

'స్వర్ణ 'కోరిక' ఎంతట్లో ఎలా రూపాన్ని మార్చు కుంది' అనుకున్నాడు ఆమె పక్కన రిక్షాలో కూర్చుంటూ.



# గత మెప్పుడూ స్వగతమే!

నేను మౌనంగానే వెళ్ళిపోదామనుకున్నాను
కన్నీరు ప్రవాహమై ఘనీభవించి కాళ్ళకు చుట్టుకుంది
గాయాలన్నీ విచ్చుకుని బాధ పరుచుకుంటే
కనుపాపల్ని ఇసుక మైదానాలు చేసి కన్నీళ్ళను పీల్చుకున్నాను
తెగిన తీగలన్నీ అగ్నిశిఖలై వ్యాపించినపుడు
రెప్పలు కాలిన కనుగుడ్ల తెరల మీది సన్నివేశాలు రంగులు
మార్చుకున్నాయి
కాలవామనుడు క్షణాల పాదాలతో దేహాన్ని ఆవరించాడు
గాలి మౌనంగా నిప్పు కణికలను ఊపిరి తొడుగుతుంది
ఆకాశం చీకటి కళ్ళతో విసిరే తోకచుక్కలు
మేఘాల్లోంచి రాలిపడే మెరుపుల మరకలు
కళ్ళను పులిమే అలల చేతులు
నా మౌనాన్ని శబ్దంతో భేదించాయి
బాటపక్క గడ్డిపూవు
గడిచిన యోజనాల గాయాలను ఎత్తి చూపుతుంది
మూర్ఛ నిద్ర కలవరింతల భాష మౌనానికి
చిక్కుకుంటుంది
ఇక... నేను మౌనంగా ఎలా వెళ్ళగలను
శబ్దం నన్నావహించి తనలోకి వంపుకుంది
అందుకే నేను మౌనంగా శబ్దిస్తాను
ఆకుల గాయాలలోంచి జారిపడే వెలుతురు ధారల్ని
ప్రోగుచేసుకుని
గడ్డి పూలకు వెలుగు పలుకులను పంచుతూ వెళ్ళిపోతాను
రాలిపడ్డ వెన్నెల అనల సముద్రమై అనుసరిస్తుంది
మబ్బులు లేని ఆకాశం రెక్కలు తెగిన పక్షిలా
ముడుచుకుంటుంది
తూర్పు పడమరలకు వ్యాపించిన
నా చేతుల మధ్య ఆకాశం
కత్తి పిడిమీది మృత్యువు తడి ఆరకమునుపే
మరో అరచేయి బిగుసుకుంటుంది
ఆ గాయాల నుండి రాలిపడే నెత్తుటి చుక్క —
రేపటి నా బాట

— ప్రసేన్

# అలల కుక్కలు

అరిచి విరుచుకుపడే అరలక్ష కాలభైరవాలు అలలు
కాపున్నాయి ముసలి సముద్రుడి సామ్రాజ్యానికి
ఎవరూ దగ్గిరికి చేరకుండా, ఏదీ దోచుకుపోకుండా.
మనిషి దొంగ సంగతి గుడ్డి సముద్రుడికి తెల్సినట్టు లేదు!
అలల కుక్కలు అహోరాత్రాలు అరుస్తూనే వున్నాయి
అడ్డా, ఆపు లేకుండా సముద్ర సంపద గల్లంతవుతూనే వుంది.

-ఎ.వి. రెడ్డి శాస్త్రి

## MAKE YOUR SUNDAY A FUN DAY!

TELUGU,
TAMIL,
KANNADA

# MUSIC CONCERT

## BY



**LIVE IN CONCERT**



**ON SUNDAY MAY 21, 1989**
**AT 2:30 PM**

**S.P. BALASUBRAHMANYAM**
**NATIONAL AWARDS WINNER**

ENJOY
IN THE BEST
CUSHION SEATS
AT

**S.P. SAILAJA**

PARSIPPANY HILLS HIGH SCHOOL, PARSIPPANY, NEWJERSEY

**10% OFF!** FOR TFAS & TLCA MEMBERS

## $10, $20, $30

SPECIALL ATTRACTIONS!!!!
- DCOR PRIZES LIKE VIDEO CAMERA, JEWELLERY, SAREES & MANY!
- BABY SITTERS AVAILABLE
- FREE PARKING

**TICKETS ARE AVAILABLE AT FOLLOWING LOCATIONS:**

**NEW JERSEY**

| | |
|---|---|
| O KAMALA ENTERPRISES, NEW BRUNSWICK | (201) 246-8262 |
| O INDO PAK GROCERIES, PARSIPPANY | (201) 887-4777 |
| O LAKSHMI PALACE, FAIRFIELD | (201) 227-3564 |
| O MS. LAKSHMI ANAND, MORRIS PLAINS | (201) 285-0311 |

FOR OTHER LOCATIONS AND DIRECTIONS, PLEASE SEE REVERSE.

SPONSORED AND ORGANIZED BY: Dr. M.D.N. Rao (201) 627-8245/8491
CO-SPONSOR: Mr. K. PANUGANTI (201) 499-9411

THIS IS A JOLLY FRIENDS PROGRAM
FUN AND WIN!!!




DIRECTIONS TO
PARSIPPANY HILLS HIGH SCHOOL
PHONE 263-7550

FROM EAST - Take Rt. 280 west to Rt. 80. Look for Morris Plains, 202 South Exit. Bear right and continue on Rt. 202 South (also Littleton Road). Turn right at Rita Drive, the first street after St. Christopher's RC Church. The school is at the end of Rita Drive.

FROM SOUTH - Take Rt. 287 North to Rt. 10. Travel west on Rt. 10 to Rt. 202 (Littleton Road) North. Travel north on Rt. 202 for about 2 miles, pass the Mobil gas station and turn left at Rita Drive. The school is at the end of Rita Drive.

FROM WEST - Take Rt. 80 East to Rt. 202 South. Bear right at exit and continue south on Rt. 202 (Littleton Road). Turn right at Rita Drive, the first street past St. Christopher's RC Church.

FROM NORTH - Take Rt. 287 South to Rt. 10. Turn right onto Rt. 10 and travel west to Rt. 202. Turn right onto 202 North (Littleton Road). Travel north for about 2 miles. Pass the Mobil gas station, and turn left at Rita Drive. The school is at the end of Rita Drive.

One And Only Program in N.J.

10% OFF FOR TFAS Members.

13 అక్షరముల గళ్ళ నుడికట్టు - ఎస్. లీలావతి
PORT WASHINGTON, NY.

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | | | | | |

ఈ గళ్ళనుడి కట్టు మూడు పేర్లలో ముడిపడివుంది. ఈక్రింది ఆధారాలతో తెలుసుకోండి చూద్దాం.

1. 1, 9 - పైరు
2. 1, 11, 13 - స్వరము
3. 1, 6, 7 - ప్రసిద్ధ తమిళ హాస్యనటుడు
4. 2, 9 - గౌరవ పదము
5. 2, 15, 13 - పాడుట
6. 11, 12 - జాలి
7. 2, 12, 13 - ప్రణామము
8. 8, 3, 1 - ఉరుములొస్తే వాడే పదము
9. 1, 2, 3, 4 - బౌద్ధ గురువు
10. 11, 2 - మోసం
11. 9, 10, 11, 12, 13 - సూర్యుని ఉదయము
12. 13, 11, 13 - సంతోషము.

(జవాబులు 25 వ పేజీలో)


CORALS, PEARLS, JADE, CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

NEETHA CORALS
IMPORTER

CALL : NEETA ACHARYA
TEL 718-779-2947
34-36, 70 TH STREET
JACKSON HEIGHTS, NY 11372
* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

BOJEDLA & COMPANY
PUBLIC ACCOUNTANT

Corporate Taxes
Partnership Taxes
Individual Taxes
Investment Analysis

AND

Tax Planning

CALL FOR AN APPOINTMENT

(914) 963-5280 (Between 9 AM - 3 PM)

(914) 968-9482 (Between 7 PM - 12 AM)

"SERVICE OFFERED AT OUR BEST"

RK VIDEO DUB
PAL • NTSC • SECAM

PROFESSIONAL QUALITY CONVERSION OF VIDEO CASSETTE THROUGH:
DIGITAL SYSTEM
PAL to NTSC, NTSC to PAL, SECAM to NTSC, VHS, BETA, U-MATIC (3/4")

ASK FOR BELANI
R.K. VIDEO DUB, INC.
60-15 ROOSEVELT AVE., WOODSIDE, N.Y. 11377
(718) 639-2881 • (1-800) 851-8514
We have made it more convenient for you now. Just drop off your tape at SAM & RAJ in Jackson Heights. We will collect it, convert it and leave it at SAM & RAJ for you to pick up.


DIGITAL COMPUTERIZED MACHINE

ASK FOR LILU SAM AND RAJ (718) 803-1013
WE DO VIDEO COVERAGE OF WEDDINGS
$35 — ½ Hour (min. 3 Hrs.)
SPECIAL OFFER
GET $5 OFF
Regular Price of $39.95 per tape up to 3 hours
WITH THIS COUPON
(Limit 1 coupon per conversion. Offer expires 7/31/88.)
EXTRA COPY $15 ONLY

డా॥ నందివాడ వుతలీ కృష్ణమూర్తి
STATEN ISLAND, NEW YORK.

డాక్టర్ ప్రశాంత్ అమెరికా నుండి వచ్చేడంటే ఎగిరి గంతేశాడు రమేష్. "అమ్మమ్మా! బాగా చదువుతే నువ్వూ ప్రశాంత్ లాగా అమెరికా వెడుదువు గానీ అన్నావు గదా! రాజ్యలక్ష్మి గారు కూడా బాగా చదవరా! మా వాడితో చెప్పి నీకు సాయం చేస్తానంది కదా। మరి నువ్వు నన్ను వాళ్ళింటికి తీసుకెళ్ళవూ?" అని బతిమిలాడాడు శాంతమ్మని. వాళ్ళిద్దరి మాటలూ విని నవ్వుకున్నాడు శంకరం. "ఓ రెండేళ్ళు ఉద్యోగం చెయ్. అన్ని యూనివర్శిటీలకు అప్లై చెయ్యి" అని నచ్చచెప్పబోయాడు శంకరం. "నీకు తెలియదులే నాన్నా. ఆయన చాలా మందికి హెల్ప్ చేశాడు అన్నాడు. చూద్దాం లేరా! రాజ్యమ్మతో చెప్పి చూస్తాను" అంది అమ్మమ్మ. "అబ్బ! యీ వేళే వెళ్దామే! నేను స్కూటరు మీద దిగబెడతా సాయంత్రం!" అన్నాడు రమేష్. రాజ్యలక్ష్మికి యిద్దరు కొడుకులూ, యిద్దరు కూతుళ్ళూనూ. అబ్బాయిలు, ఒక అమ్మాయి అమెరికాలో ఉన్నారు. ఆ యిల్లు నిండా ఫారిన్ పరికరాలే. రమేష్ అవి చూసి పగటి కలలు కంటాడు. సాయంత్రం రాజ్యలక్ష్మి గారింటికి రమేష్, అమ్మమ్మ వెళ్ళారు. కానీ ప్రశాంత్ లేడు. రమేష్ సిగ్గుపడుతూ తన కోరిక వెలిబుచ్చితే రాజ్యలక్ష్మి మర్నాడు మధ్యాహ్నం రమ్మంది. కొడుకు వచ్చాక సంగతంతా చెప్పింది. ప్రశాంత్‌కి తల్లి స్నేహితురాలు శాంతమ్మ బాగా తెలుసు. "చూద్దాంలే అమ్మా, అతనితో మాట్లాడి చూస్తాను" అన్నాడు. మర్నాడు మధ్యాహ్నం శాంతమ్మతో సహా వచ్చాడు వద్దు వద్దంటున్నా. రమేష్‌తో ప్రశాంత్ చాలాసేపే మాట్లాడాడు. ప్రశాంత్ నెమ్మదితనము, తీవి రమేష్‌కెంతో నచ్చాయి. "చాలా తెలివైన అబ్బాయివి. అటు చదువులోనూ, యిటు ఆటలలోనూ ఫస్టే. అక్కడ కూడా యిలాగే రావాలి. తప్పకుండా సాయం చేస్తాను" అన్నాడు ప్రశాంత్. రమేష్ కన్నా శాంతమ్మ ఎంతో పొంగిపోయింది. గాలిలో తేలిపోతూ యింటికి వచ్చారు రమేష్. ప్రశాంత్ భార్య విశాల "ఏమంటారూ! ఆ అబ్బాయి విషయం" అంది. "అతనికి అవకాశం యివ్వవచ్చు. ఏ యూనివర్శిటీ అయినా అతన్ని తీసుకుంటుంది." అన్నాడు. "అలాగయితే త్వరగా చూడండి." అంది. "అబ్బో! ఏదో విశేషమే వుంది. యివాళ అమ్మగారు కూడా రెకమెండ్ చేస్తున్నారంటే!" అని నవ్వాడు ప్రశాంత్. "నవ్వకుండా వినండి. రమేష్‌తో పాటు శాంతమ్మ గారిని కూడా పిలిపించండి. ఆమె మనతో ఓ ఏడాది వుంటారు. బుజ్జికి మూడో యేడు వస్తుంది ఆ తరువాత!" "భలే ప్లాను వేశావే! కానీ మన రంగు బయట పడితే ఆంధ్రదేశమంతా తెలుస్తుంది విశాల గారి సంగతి. తద్వారా నేనూ.....". "చాల్లెండి! నాకు బాబు గురించి బెంగగా వుంది. ఈ రెండేళ్ళూ అమ్మ దగ్గర వుంచేశారు కదా। బేబీసిట్టర్ వద్ద వుంటాడో? లేదో?? మనం వాడితో బాటు శాంతమ్మ గారిని కూడా తీసుకెళ్ళడం బాగుంటుంది. అమ్మను తీసుకెళ్దాం అనుకున్నాను కానీ, రెండు నెలల తర్వాత అమ్మ కాలక్షేపం కాదని వచ్చేస్తానంటే వూరుకున్నా...." "ఆమె నడగడం భావ్యం కాద"న్నాడు ప్రశాంత్. "మీరెందుకూ. నాకు వదిలెయ్యండి." అన్నది విశాల.

విశాల శాంతమ్మ గారితో అంది తాను కూడా వస్తే బాగుంటుందనీ, రమేష్ సీటు సంగతి కూడా చూస్తామనీని. శాంతమ్మకి మనవడి భవిష్యత్తు బంగారంలా మెరిసింది కళ్ళముందు. కానీ, శంకరం, భార్యమీకో ఎంతమాత్రం ఒప్పుకోలేదు. "ఈ వయసులో మీరుండలేరత్తయ్యా!". వాడెలాగా వెడతాడు, ఈ సంవత్సరం కా పోతే వచ్చే ఏడాది". కనుక యీ ఆలోచన వద్దు" అన్నాడు శంకరం. అదీగాక శంకరానికి విశాల పద్ధతి నచ్చలేదు. రమేష్ వెళ్ళడానికి, శాంతమ్మ రాకకి ఏం సంబంధం అని. "పిల్లాడి కోసం ఒక చెప్పిందిగదా! లేక లేక కలిగిన కొడుకు. రెండేళ్ళ కృఢ పెరిగాడు. పోనీలేరా! మన వాడు అభివృద్ధిలోకి వస్తాడు. అదీగాక రాజమ్మ అంది నాతో నీవుంటే నాకు కొండంత ధైర్యమూ. విశాల కొంచెం దుడుకు మనిషి కొస్త సర్దుకుపోతే సరి." అని కూడా అంది." "మీకింగ్లీషు రాదు కదా" అలాగ అన్నాడు శంకరం. "నాకు కొస్త తెలుసు అయినా మీరు మాట్లాడుకుంటూంటే నేనడుగనూ.. అలాగే అడుగుతా. అయినా యిప్పుడు అలవాటువుతే, రేపు రమేష్ పెళ్ళి చేసుకున్నాక నేనే గదూ వుంటా! తనకి తోడుగా!! ఏరా రమేష్!" అంది శాంతమ్మ. "అంతే కదా మరి!" అని నవ్వాడు రమేష్. నెల రోజులు కూడా తిరగకుండానే అన్ని ఏర్పాట్లూ పూర్తయ్యాయి. శాంతమ్మని ప్రశాంత్ వెంటబెట్టుకుని వెళ్ళాడు. వాళ్ళబ్బాయిని శాంతమ్మ చూడడం తమ అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు ప్రశాంత్, విశాలలు. జూన్ నాటికి రమేష్ రావచ్చు, కాగితాలు పంపిస్తానన్నాడు. అప్లికేషన్లు పెట్టవలసిన విధానాలన్నీ చెప్పాడు ప్రశాంత్.

. . . .

శాంతమ్మ మనస్సులో బెరుకుగానే వుంది. బెంగగానూ వుంది. "మీరు మొహమాట పడకుండా, యిది మీ యిల్లే ననుకోండి" అన్నాడు ప్రశాంత్. విశాల కూడా ఆప్యాయంగానే వుంది. వ్యాక్యూమ్ చేయడం, డిష్ వాషర్ వేయడం వగైరాలన్నీ చెప్పింది. అన్నీ అలవాటయినాక ఆమె పద్ధతి శాంతమ్మకి కష్టంగానే వుంది. కేవలం పనులు చేయించడం, తనపై అజమాయిషీ చేయడం ఆమెకి నచ్చలేదు. ప్రతిదీ పాడు చేస్తుందన్న నమ్మకం విశాలకు వుండడం కష్టంగా వుంది. కానీ రమేష్ వస్తే వాళ్ళకు మించి వుంటాడు కదా! అన్న ఆలోచన చాలా తృప్తి నిచ్చేది. ప్రశాంత్, విశాల ప్రొద్దున్నే వెళ్ళి, సాయంకాలం తిరిగి వస్తారు. కాస్సేపు బాబుతో ఆటలాడి, ఫోన్ చేసి వాళ్ళ గదుల్లోకి వెళ్ళిపోతారు. అలిసిపోయిన శాంతమ్మకి, నిద్ర వచ్చినా, రాకపోయినా పక్కే శరణ్యం. పార్టీలకు వెళ్ళినా ఆమె కూడా వెళ్ళేది కానీ మౌనంగా వుండేది. ఒక పార్టీలో విశాల స్నేహితురాలు డా॥ రాధ అడిగింది. "ఈమె మీకేమవుతుంది, చుట్టమా? అని." "కాదు. బేబీసిట్టింగుకు తీసుకవచ్చాము. ఈ వయస్సులో ఇంత దూరం నుంచి వచ్చింది పాపం!" "ఔను. అదృష్టవంతురాలివి. అన్ని పనులూ చేస్తుందా? మా హౌస్‌కీపర్ తో ఛస్తున్నా. 800 ఇచ్చినా ఆమె నేమీ అనలేము. దొంగతనం వుంది కూడా అని అనుమానం." "నాకా భయం లేదు. ఇక్కడెవరూ లేరు. భాష రాదు. తిండి చాపల్యం లేదు. ఎందుకైనా మంచిదని ముందుగానే చెప్పాను. ఏది కావలసినా అడగండి, యిస్తాను, మన దేశంలోలాగా కత్తీ లేదిక్కడ. ఏది తిన్నా వళ్ళు వస్తుంది. బరువు పెరుగుతుంది. ఈ వయస్సులో మీరు జాగ్రత్తగా వుండాలి" అని చెప్పా. 'నిజమే దేశం కాని దేశం' నాకు - అంది."... అని నవ్వింది విశాల. వాళ్ళ ఇంగ్లీషు సంభాషణ విన్న శాంతమ్మకు మొహం జేవురించింది. తింటున్న ప్లేటు విడిచి వెళ్ళింది. కానీ నోరు మెదపలేదు.

రమేష్ అనుకున్నట్లు గానే జూన్‌లో వచ్చాడు. శాంతమ్మ మనుమడిని చూసి సంతోషించింది. హాస్టలు నుండి తరచు తనను చూడడానికి వచ్చేవాడు. అతనికి ఆ యింటి వాతావరణం చూచాయగా అర్థమైంది. ఒకనాడు విశాల రమేష్‌ని, డా॥ వెంకటేశ్వర్లు గారికి పరిచయం చేస్తూ, "మా బేబీసిట్టర్ మనుమడు." అంది. ఆమె లోపలికి వెళ్ళాక వెంకటేశ్వర్లుకి అసలు విషయం చెప్పాడు రమేష్. "నీవేమీ బాధపడకు. నువ్వు చదువయ్యాక ఆమెను సుఖపెట్టు" అన్నాడు. కానీ రమేష్ ఇక సంవత్సరమయిందిగా, అమ్మమ్మ యింటికి వెళ్తే బాగుంటుంది అని అన్ని ఏర్పాట్లూ చేశాడు. విశాల యింకో సంవత్సరం ఉంచుకుందామనుకుంది. తిరిగి వెళ్ళేటప్పుడు. "పోనీ మీకు తెలిసినవారెవరికేమయినా పంపండి." అని శాంతమ్మ "ఎందుకు లెమ్మా! ఎవరొచ్చినా $800 పైగా తీసుకుంటారు" అనగా నిర్ఘాంతపోవడం విశాల వంతయింది.

# పాపం! లలిత!!

.... కే. సరోజ, TORONTO, CANADA

"అమ్మా, పెళ్ళికూతుర్ని చెయ్యడం అంటే ఏం చేస్తారు?" ముద్దుగా కొద్దిగా, యాసగా అడిగింది పదహారేళ్ళ శిరికన్న.

"పెళ్ళికూతుర్ని చెయ్యడమంటే... తలమీద నూనె అంటడం, నలుగు పెట్టడం, వడియాలు పెట్టడం, హారతి యివ్వడం, తలంటు పోయడం, కొత్తబట్టలు కట్టడం, చక్కటి సన్నాయి మేళం వాయించడం, మొదలైనవి చేస్తారు. కెనడాలో బ్రైడల్ షవర్ లాంటిదనుకో." చెప్పింది లలిత.

"ఎన్నిరోజులు ముందు అలా చేస్తారు?"

"ఈ రోజుల్లో వీలును బట్టి ఒకటి రెండు రోజులు ముందు చేస్తున్నారు. పూర్వం అయితే... బంధువులంతా తలా ఒకరోజు పెళ్ళికూతుర్ని చేయటం, వేడుక జరిగేది. నా పెళ్ళయితే పది రోజులు ముందు చేస్తాంలే. అమ్మా- అక్కయ్యలా, అన్నయ్యలా రోజు కొకరం చొప్పున పెళ్ళికూతుర్ని చెయ్యొచ్చు." నవ్వింది లలిత.

"పదిరోజులు కాదు, ముప్పైరోజులు ముందు చెయ్యండి. అప్పటికి కజిన్సందరికీ పెళ్ళవుతాయి. ఉద్యోగాలు చేస్తుంటారు కదా! ప్రసాదన్నయ్య ఒక చేర, వదిన ఒక చేర, వసంతక్క ఒకటి, బావ ఒకటి, సుమనక్క, బావ, లతక్క, బావ, ప్రక్కింటి ప్రసాదన్నయ్య వదిన, సుబ్బారావ్ బాబాయి, పిన్ని, చలపతి బాబాయి, పిన్ని, మన పద్మక్క, కిషన్ అన్నాయి, ఇంకా ఎంతోమంది... ఎన్ని పేర్లని చెప్పనే... ఇంకా తెలిసిన వాళ్ళు బోల్డుమంది వున్నారు కదా! ఇంట్లో ఎంతమంది వుంటే అంతమందీ పెళ్ళికూతుర్ని చేసి, చీరలూ రెడీమేడ్ మ్యాచింగ్ జాకెట్ తేవాలనీ, పెళ్ళికి మళ్ళీ అందరూ గిఫ్టులు తప్పకుండా తీసుకురావాలనీ, గ్రీటింగ్ కార్డులు పంపించ దల్చుకున్న వాళ్ళు కూడా దానికి బదులుగా ఓ గిఫ్టు పంపిస్తే బాగుంటుందనీ, ఇన్విటేషన్లో పెద్ద అక్షరాల్తో వేయిద్దాం."

పళ్ళకు పెట్టిన మెటల్ బ్రేసెస్ (నాలుగు వేల డాలర్ల ఖరీదు) అందంగా కనిపించేట్లు నాలుగు వేల నవ్వు (ఇండియాలో నవ్వింది కనుక కన్వర్షన్లో యాభై వేల నవ్వు) నవ్వింది శిరికన్న.

. . . .

శిరికన్న పుట్టినప్పటి నుంచీ అయిదేళ్ళవరకూ వాళ్ళ అమ్మమ్మ, తాతగార్ల వద్ద పెరిగింది గారాబంగా. తరువాత వాళ్ళ అమ్మ, నాన్న, అక్క, అన్నలతో కలిసి కెనడా వెళ్ళిపోయింది. టొరాంటోలో గ్రేడ్ లెవెన్ చదువుతున్న శిరికన్న తన అక్క, అన్న, తన స్నేహితులతో తప్ప మరెవ్వరితోనూ మాట్లాడదు. ఉగాదిలా సంవత్సరానికోసారి తల్లితో కబుర్లు చెబుతుంది. తండ్రితో కంప్యూటర్ కబుర్లు తెగ చెప్పేస్తుంది బుద్ధి పుట్టినప్పుడు.

శిరికన్న అమ్మమ్మ శకుంతలమ్మకు హఠాత్తుగా పాస్‌పోర్ట్ లేకుండానే వీసా వచ్చేసింది. ఆమెకు సీరియస్‌గా వుందని కబురందగానే లలిత, కన్న యిద్దరూ ఇండియా వచ్చారు. వాళ్ళ అమ్మమ్మ కన్నను చూడడానికే ఇంకా బ్రతికి వున్నట్లు కళ్ళల్లో ప్రాణాలు పెట్టుకుని వుంది... శిరికన్నను చూడగానే... ఆ కళ్ళు ఓ క్షణం వెలిగాయి కానీ, ఆ సంతోషాన్ని భరించలేని ఆమె గుండె ఫ్యూజ్ పోయిన లైటులా టక్కున ఆరిపోయింది.

కన్న అమ్మకు ఒకే ఒక అక్కయ్య అరుణ. అన్నదమ్ములు లేక అరుణ కొడుకు ప్రసాద్, కూతుళ్ళు వసు, లత, సుమనలూ, చుట్టుప్రక్క వాళ్ళ పిల్లలూ... పెద్దలు అందరూ వున్న వయస్సు కంటే ఎంతో తక్కువగా కనబడే కన్నను మురిపెంగా చూస్తూ గారాబం చేస్తూ.. అందరూ ముద్దు ముద్దుగా మాట్లాడుతూంటారు. పాపం వాళ్ళెవ్వరికీ .. కనీసం లలితకూడా అసలు సంగతి తెలియదు.

శకుంతలమ్మగారి మరణంతో దుఃఖంలో మునిగివున్న ఆ కుటుంబ సభ్యులకు, ముఖ్యంగా తాతగారికి శిరికన్న నవ్వూ-కబుర్లూ హాయిని గొల్పుతూండేవి. ఫలితంగా అందరూ కలకలలాడుతూ కిలకిలమంటూ నవ్వేవారు రోజూనూ...

పదవరోజున పసుపు, కుంకుమ, గాజుల ఊరేగింపుతో పాటు శిరికన్న ముద్దబంతి పువ్వులా, పసుపు పట్టు పరికిణీ, విషాద సూచకంగా నల్లవోణీ వేసుకుని... పూలమాల వేసిన అమ్మమ్మ ఫోటో పదిలంగా పట్టుకుని ముందు నడిచింది. మధ్యలో కళ్ళు తిరిగినట్లనిపించినా అమ్మమ్మకోసం ఆమాత్రం ఓర్చుకోలేనా అని అనుకుని.. ఎలాగో తిరిగి అతికష్టం మీద ఇంటికి చేరుకుంది.

"ఏమి యీ వింత! ఈ నిగర్వం, ఆహా ఏమి యీ నిరాడంబరం? కెనెడాలో వుంటున్న ఈ బాల... అదృష్టమంటే శకుంతలమ్మదే. అంటూ కన్నను చూసి... మురిసిపోయి, ముచ్చట పడి కొందరు మూర్ఛపోతే.. ఈర్ష్యాగ్ని ఘాటుకి విలవిల్లాడిపోయారు మరి కొందరు గ్రామస్థులు.

శ్రాద్ధకర్మంతా యథావిధిగా జరిగింది. బంధువులందరూ ఎటు వాళ్ళందరూ అటు వెళ్ళిపోయారు. కన్న వాళ్ళ అమ్మకు ఇన్ఫెక్షన్ వచ్చింది. పల్లెటూళ్ళో వైద్య సదుపాయాలు సరిగ్గా లేవని వాళ్ళు కూడా ప్రయాణం అవుతున్నారు.

"అమ్మా! నేను కూడా ఆమ్మా వాళ్ళతో వెళ్ళిపోతా. నాకెక్కడ భయంగా వుంది నిన్న అంజయ్య కొడుక్కి పాము కరిచినప్పటి నుండి...."

"అయితే మరి వాళ్ళ ఊళ్ళో కోతులుంటాయి గదా! భయం లేదా?"

"అయితే కెనెడాకే వెళ్ళిపోతా."

తర్వాత నచ్చచెప్పి ఆమెను వాళ్ళతో పంపించింది.

మరో పదహారు రోజులు మార్పులేమీ లేకుండా గడిచిపోయాయి. లలిత, ఆమె తండ్రి కూడా అరుణా వాళ్ళ వూరు వెళ్ళారు. అరుణ కొడుక్కి పెళ్ళి చేయాలని శకుంతలమ్మ వుండగానే అనుకున్నారు గానీ, కలిసిరాలేదు. లలిత వుండగానే పెళ్ళి చేసి తీరాలని పట్టు పట్టింది అరుణ. ఇకేం, జాబితాలో వున్న పిల్లల్ని చూడడం మొదలు పెట్టారు. శిరికన్నకు అన్నయ్యతోపాటు పెళ్ళిచూపులకు వెళ్ళడం సరదాగానే వుంది. ఒక పిల్ల త్రిగంటు చూస్తే, అందరూ హడలిపోయారు. ఇంకో పిల్ల భూమి దద్దరిల్లేటట్లు నడుస్తూ వచ్చింది. ఇంకో పిల్ల తన విద్యాప్రదర్శన ఏర్పాటు చేస్తే అందరూ కోపంతో సొమ్మసిల్లిపోయారు. మరో పిల్ల – కట్నం లేకుండా పెళ్ళికొడుక్కి ఎలా వల వేయాలి" అనే రచన చదివిందేమో,— అదే ఈ పెళ్ళికొడుకు తండ్రి మీద ప్రయోగించేసింది. ఆయన కంగారు పడి సర్దుకు కూర్చున్నారు. రెండోసారి ప్రయత్నం శిరికన్న మీద పడింది. కంటి జబ్బు వుందేమో అని శిరికన్న విచారం వెలిబుచ్చితే వాళ్ళందరూ శోప్పుడి చరిమేశారు. చివరి పిల్ల, చక్కటి కనుముక్కు తీరు, వాలుచూపులూ, మాటా, మంచీ, వినయం చూపించగానే అప్పటికే ఎన్నో వంకలు పెట్టిన అబ్బాయి కాస్తా చిత్తయిపోయి ఓకే అనేశాడు. పెళ్ళికూతురు లౌక్యం, ఏ లౌక్యం ప్రదర్శించిందో, శిరికన్న కూడా ఆమోదించేసింది.

నిశ్చితార్థం రోజునుంచీ పెళ్ళయ్యేవరకు శిరికన్న, లాక్స్‌ను అంటు పెట్టుకునేవుంది. పెళ్ళిలో అందాల శిరికన్న హడావిడిగా ఫోటోలు తీస్తూ హాయిగా నవ్వుతూవుంటే అరుణకూ, లలితకూ కన్నుల పండువగావుంది.

లాక్స్, ప్రసాద్ లు హనీమూన్ ముగించుకుని కన్నవాళ్ళకి సెండాఫ్ యివ్వడానికి మద్రాసు ఎర్‌పోర్ట్‌కి వచ్చారు. "లాక్స్ యిప్పుడు ఎంత అందంగా వుంది కదమ్మా(!)" అంటూ అడిగింది లలితను. తనకూ అలానే అనిపించింది. అందుకేనేమో "మేరేజెస్ ఆర్ మేడ్ యిన్ హెవెన్ అనే ఆ సమయానికి అందరూ ఫీలావే కుపిస్తారు. లేకుంటే పెళ్ళిళ్ళిలాగ అవుతాయి!! భావగర్భితంగా నవ్వింది లలిత

..

లలితా వాళ్ళింకా పూర్తిగా రోట్లో (రొటీన్లో) పడలేదు. ఇండియాలో ఖుషీఖుషీగా నవ్వుతూ, నవ్విస్తూ ముద్దులొలుకబోసిన శిరికన్న. ఇండియా ప్రయాణం కంటే ముందున్న సీరియస్‌నెస్ కంటే వెయ్యిరెట్లధికం చేసింది.

"ఏమైందే.. అక్కడంత బాగున్నావే! అందర్నీ మెప్పుకున్నావ్ ఆశ్చర్యంగా అడిగింది లలిత.

"మరి, అక్కడికి వెళ్ళినప్పుడు ఏమంటాం! మరి!! నాక్కడం ఏమీ బాగా తెలీదు. లాక్స్ కూడా బాగా తెలీదు. అక్కడంతా రూడ్‌గా వుంటారు. ఇపార్టెంట్ లైక్ యిండియా. అదలావుంచి, అందరూ అక్కడనన్ను చిన్నపిల్లలాగా ట్రీట్ చేశారు. ఐ హేట్ యిట్." సీరియస్‌గా చెప్పింది శిరికన్న. ఆ జవాబుకు బుర్ర ముందు నుండి వెనక్కి తిరిగి మళ్ళీ ముందుకు తిరిగి నోరు మూసుకోవటం మరచిపోయింది లలిత.

"మమ్మీ! శిరికన్నను ఇండియాలో అందరూ చిన్న బేబీలాగా ట్రీట్ చేశార్ట. చీర కట్టుకుంటానన్నా.. జడ వేసుకుంటానన్నా అందరూ వద్దనేవారట...." అంది పెదకూతురు "ఇండియాలోని దాని నిజరూపం కాదట. ఇక్కడిదేనట." గొంతెగాడు కొడుకు. ముగ్గురూ కలిసి ధ్వజమెత్తారు లలిత మీద. ఇండియాలో గడిపిన మూడువెల్లో శిరికన్నకు చాలా దగ్గరకు వచ్చినట్లనిపించింది. అంతలో యింత మార్పా!!. ఏదైనా యిక్కడ పెరిగే పిల్లలు సర్వస్వతంత్రులు. వారి స్వభావాలను తెలుసుకోవడం చాలా కష్టం. ఇంకానయం. ఈ విషయాలు ఇండియాలో వున్నప్పుడు వెలిబుచ్చలా! అందరూ తననే అనేవారు. ఎలాపెంచిందోనని. ఈ దేశంలో యాంత్రికంగా పెరుగుతున్న పిల్లలు తనను బాధెయ్యగలరేమో! ఒక్కసారిగా చెప్పలేనంత ఒంటరితనం ఆవహించింది లలితకు. ఇల్లా ఈ దేశంలో ఎంతకాలం గడపాలి. తనకు దగ్గరనుకున్న వారు ఎంతో దూరం అయినట్లనిపించింది... అయినా ధైర్యం చిక్కబట్టుకుని ...హౌస్ విజిట్ డాక్టరుకి ఫోన్ చేసింది లలిత(!!

The Telugu Youth Association (TYA) would like to collect the names and addresses of all Telugu Youth. All youth between the ages of 13 and 23 are encouraged to submit this information. Youth from outside the New York metropolitan area are encouraged to do so as well. The purpose of this address list is to facilitate distribution of news strictly devoted to the youth. IT WILL NOT BE USED FOR ANY OTHER PURPOSES.

Along with the membership form, please enclose any suggestions that you may wish the organization to pursue. The activities do not have to be on a geographical scope (i.e. limiting it to New York area). RAther, it could be something that encompasses all youth (such as the start of a newsletter for youth). Without any feedback, the TYA cannot serve its members to the fullest. Please spread the word aobut the creation of this directory by telling all your friends about it, and encouraging them into sending in their information also.

==============================================

MEMBERSHIP FORM - TYA.

Name: ______________________________

M or F. Date of Birth ____________________

Address ____________________________

______________________________

Phone no. ___________________________

Suggesitons for TYA:

==============================================

Please send the above information to:
Telugu Youth Association
c/o Sapan Polepalle, 11 Patterson Court,
Holmdel, NJ 07733. Phone: (201) 264-7422.

**********************************************

13 అక్షరములు గల్ల నుడికట్టు ... సమాధానము

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| నా | గా | ర్జు | న | స | గ | ష | ట | రు | ణో | ద | య | ము |

"అరుగో వారే వచ్చేశారు" అని భార్య చేతిలోని ఉత్తరం లాక్కుని గేటు దాకా ఎదురువెళ్ళాడు లంబోదరం.

* * *

రెండు నెలల తర్వాత ఒక రోజున లంబోదరం ఆఫీసుకు వెళుతూ "గాయత్రీ! ఆ బోర్డు మళ్ళీ గేటు దగ్గర తగిలించు" అన్నాడు చిరునవ్వు నవ్వుతూ.

"చాల్లెండి నిర్వాకం" అంది గాయత్రి.

"ఏం? 'కవిత'కి మాత్రం పెళ్ళి అవక్కర్లేదా?"

"గొప్ప పన్నాగమే పన్నేరుగాని ఇలాంటి పెళ్ళి కవితకొద్దు. నాలుగు గుమ్మాలు తిరిగి సంబంధం వెతుక్కురండి."

"ఏం అక్కర్లేదు. మన చిన్న నాటి రోజులు గుర్తు తెచ్చుకో. ఆ రోజుల్లో మీ నాన్నగారు కట్టిన బోర్డు ఇంకా నా మెడలో వేళ్ళాడుతూనే వుంది- 'అద్దెకు గది కలదు. బుద్ధిగల బ్రహ్మచారులకు మాత్రమే-!'

"అవ్వ, అవ్వ!" అని నోరు నొక్కుకుని చతికిల పడింది గాయత్రి.

-పొట్నూడి చక్రరావు




**• 22 kt. GOLD SETS**

EXCLUSIVELY DESIGNED
With.

- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

**24 kt. GOLD BANGLES,**
**• CHAINS, COINS etc.**
**• PEARLS • CORAL**
**• JADE • GARNET**
**• CRYSTALS etc.**

**• FASHION JEWELRY SETS**
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

## CORAL & JADE NOVELTY INC.

80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

## Message to Non-Resident INDIANS WORLDWIDE

**YOU CAN EARN INTEREST ON NRI DEPOSITS IN INDIA**

**UPTO 17.92% PER ANNUM ON YOUR NON-RESIDENT RUPEE (NRE) DEPOSITS**
(Yield for a 5-year deposit with reinvestment plan)

**UPTO 11.34% PER ANNUM ON FOREIGN CURRENCY NON-RESIDENT (FCNR) DEPOSITS**
(Yield for a 3-year deposit with reinvestment plan)

The deposits are:

- Repatriable.
- Free of income tax and wealth tax in India.
- Free of gift tax for gifts to close relatives.

There are various attractive schemes to suit individual needs.

For details and personalized service contact any of our nearest overseas branches or any of our 1701 branches in India.

Effective FCNR Rates From August 1, 1988 US$

| PERIOD | SIMPLE INTEREST | EFFECTIVE ANNUAL YIELD |
|---|---|---|
| 1 Year | 9.50% | 9.73% |
| 2 Years | 9.75% | 10.49% |
| 3 Years | 10.00% | 11.34% |

**बैंक ऑफ़ इंडिया** (भारत सरकार का उपक्रम) **Bank of India** (Government of India Undertaking)

Call for Further Information
Our Toll-Free Number: **1-800-232-2828**
(Outside New York)

HEAD OFFICE: Express Towers, Nariman Point, Bombay 400021, India.

IN U.S.A. and WEST INDIES contact:

**NEW YORK BRANCH**
277 Park Avenue
New York, NY 10172
(212) 753-6100

**SAN FRANCISCO AGENCY**
555 California Street
Suite #4444
San Francisco, CA 94104
(415) 956-6326

**WEST INDIES BRANCH**
P.O. Box 694
Grand Cayman
Cayman Islands
West Indies

# పురాణ కథలు

ప్రయాగ రామకృష్ణ

బ్రహ్మ నారాయణుని కుమారుడు. నారాయణుని నాభియందున్న కమలం నుంచి ఆయన పుట్టాడు. ఆ పద్మం యొక్క ఆది తెలుసుకుందామని బ్రహ్మ శత విధాల ప్రయత్నించాడు. కాని సాధ్యం కాలేదు. చివరికి విష్ణువునే అడిగాడు- 'నేను ఇక్కడికి ఎలా వచ్చాను? నా తండ్రి ఎవరు?' అని. 'నేనే నీ తండ్రిని, విష్ణువుని' అని ఆయన సమాధానం ఇచ్చాడు. బ్రహ్మకు ఆ సమాధానం రుచించలేదు. కోపం తెచ్చుకున్నాడు. మాట మాట పెరిగి చివరికి యుద్ధం వరకు వెళ్ళింది. బ్రహ్మ బ్రహ్మాస్త్రం వదిలాడు. విష్ణువు పాశుపతాస్త్రం సంధించాడు. రెండూ ఢీకొన్నాయి. నిప్పుల వర్షం కురిసింది. వాటిలో ఏ ఒక్కటీ తక్కువకాదు. ఏదీ వెనుతిరగ లేదు. అగ్నిపూలు కురిపిస్తూ ప్రపంచాన్ని చుట్టి వచ్చాయి. బ్రహ్మ, విష్ణువూ వాటి ధాటిని చూడలేక, ఉపసంహరించలేక విస్మితులై చూస్తూ నిలబడ్డారు.

## మహాశివరాత్రి

అప్పుడు ఆ రెండు అస్త్రాల మధ్య అడ్డుగా శివలింగం ఆవిర్భవించింది. నారాయణుడూ, బ్రహ్మ ఇద్దరూ దాని ఆద్యంతాలు తెలుసుకునేందుకు బయలుదేరారు. బ్రహ్మ ఊర్ధ్వముఖంగా వెళ్ళాడు. విష్ణువు కిందకు వెళ్ళాడు. ఎంత వెతికినా శివలింగం తాలూకు తుది-మొదలు కనిపించలేదు. విసిగిపోయి వాళ్ళిద్దరూ ఎవరి స్థానాలకు వాళ్ళు వెళ్ళారు. అప్పుడు శివుడు ప్రత్యక్షమై పాశుపతాస్త్రాన్ని ఉపసంహరించాడు. ప్రాణికోటి సంతోషపరవశమై పశుపతిని స్తుతించింది. ఆ రోజు మాఘశుద్ధ చతుర్దశి. ఆనాటి నుంచి ప్రతి సంవత్సరం మాఘమాసంలో, కృష్ణపక్షంలో, చతుర్దశినాడు శివరాత్రిగా భావిస్తూ పరమశివుడ్ని ఆరాధించడం ఆచారమైంది.

శివరాత్రి పరమ పవిత్రమైన రోజు. మాఘ-ఫాల్గుణ మాసాల నడుమ అంటే ఫిబ్రవరి- మార్చి మాసాల మధ్య కృష్ణపక్షంలోని చతుర్దశినాడు ఉపవాసం వుండి శివుణ్ణి భక్తితో కొలిస్తే ఇహపర సుఖాలు కలుగుతాయి, ఆపదలు నశిస్తాయి, పాపాలు పటాపంచలవుతాయి. సుదీర్ఘమైన ఆయువు, సుస్థిరమైన ఆరోగ్యం కలుగు తుంది. స్వర్గసుఖం లభిస్తుంది. ఏ దానాలో, ధర్మాలో వ్రతాలో, తపస్సో చేసి సంపాదించుకున్న పుణ్యానికైనా తిరుగు వుంటుందేమో కాని శివరాత్రినాడు జాగరణ చేసి ఉపవాసం వుండి పరమేశ్వరుణ్ణి ఆరాధించినవారికి శాశ్వత శివలోక వాసం లభిస్తుంది. శివరాత్రినాడు మారేడు దళాలతో శివపూజ చేసినవారు శివసాయుజ్యం పొందుతారు. జపతపాలు, దాన ధర్మాలు ఎన్ని చేసినా శివరాత్రి ఫలాన్ని మాత్రం ఇవ్వలేవు.

శివరాత్రి మహిమను చాటి చెప్పే కథ ఒకటి పద్మ పురాణంలో వుంది.

సింధు నదీతీరంలో నెలకొన్న ఒక రాజ్యంలో సుకుమారుడు అనే బాలుడు వుండేవాడు. వాడ్ని వాడి తల్లిదండ్రులు అతి గారాబంగా పెంచారు. వాడు పెరిగి పెద్దవాడై దుర్వ్యసనాలకు లోనై చివరికి స్త్రీలోలుడయ్యాడు. కడజాతి పిల్లను పెళ్ళి చేసుకుని ఆ అమ్మాయి ద్వారా బిడ్డలను కన్నాడు. ఐదుగురు కూతుళ్ళు, ఇద్దరు కుమారులు కలిగారు. ఒకనాడు భార్య పూలు కావాలని అడిగితే వాటిని తెచ్చేందుకు వెళ్ళి నాగేశ్వరస్వామి దేవాలయం దగ్గర ఆగాడు. ఆ రోజు అక్కడ శివరాత్రి మహోత్సవం జరుగుతోంది. సుకుమారుడు వచ్చిన పని మరచిపోయి ఆ వేడుకలలో పాల్గొన్నాడు.

తరువాత కొన్నాళ్ళకి సుకుమారుడు మరణించాడు. యమదూతలు వచ్చి సుకుమారుడి ప్రాణాలు తీసుకు వెళ్తుండగా శివభటులు అడ్డుతగిలారు. సుకుమారుడి ప్రాణాలు శివలోకం తీసుకువెళ్ళాలని వాళ్ళు పట్టుపట్టారు. జూదరి, వ్యభిచారి, త్రాగుబోతూ, దుర్మార్గుడూ అయిన సుకుమారుడికి శివలోక వాసమేమిటని యమభటులు ఎదురు తిరిగారు. ఆజన్మాంతం అనేకమైన క్రూరకర్మలు చేసి, వ్యసనాల పాలయినా- కేవలం ఒక్కసారి శివరాత్రి ఉత్సవాలలో పాల్గొన్నందుకు అతని పాపాలన్నీ తొలగిపోయాయని చెప్పి శివభటులు సుకుమారుడ్ని నేరుగా పరమేశ్వరుడి సన్నిధికి చేర్చారు.

శివరాత్రికి ముందురోజు మాఘ బహుళ త్రయోదశి. ఆనాడు ఉపవాసం వుండి జితేంద్రియుడై నిద్రించి, ఉదయాన్నే నదీ స్నానం చేసి శుభ్రమైన వస్త్రాలు ధరించి సూర్యునకు అర్ఘ్యం ఇచ్చి దేవతార్చన చెయ్యాలి. తరువాత శివలింగాన్ని వుంచిన చోటు అలికి, ముగ్గులు పెట్టి, పూలు చల్లి మంచినీటితో ప్రోక్షించాలి. ఆ తరువాత పాలు, పెరుగు, నెయ్యి, తేనె, నారికేళ జలం, బెల్లం కలిపిన పంచామృతంతో శివలింగానికి అభిషేకం చెయ్యాలి. అభిషేకం అయ్యాక శివలింగానికి కుంకుమ పెట్టి, మంచిగంథం పూసి, మారేడు దళాలతో పూజ చెయ్యాలి. శివనామాలు జపించాలి. తరువాత మేలిరకం బియ్యంతో వండిన అన్నం, ఫలాలు నివేదించాలి.

శివరాత్రి నాలుగు జాములూ శివునికి నీరు, గరిక, పళ్ళు, పూలు, గంధం, ఆకులతో అర్ఘ్యం ఇవ్వాలి.

శివనామ సంకీర్తనంతో ఆ రాత్రల్లా గడపాలి. సూర్యోదయం కాగానే శివ ప్రీతిగా అన్నదానం చెయ్యాలి. ఆ తరువాతనే వ్రతం చేసినవారు భుజించాలి. వివాహితలు, కన్యలు, బ్రహ్మచారులు, వృద్ధులు అనే భేదం లేక అందరూ శివరాత్రి జాగరణ చెయ్యవచ్చు.

భర్తృహీనలు శివరాత్రినాడు ఉపవసించి, జాగరణ చేస్తే- తరువాతి జన్మలో సుమంగళిగా జీవిస్తారు.

శివరాత్రి మహిమను విన్నవారికి అశ్వమేధ యాగం చేసినంత ఫలం దక్కుతుంది.

*

ధర్మరాజు, ఆయన తమ్ముళ్ళు వనవాసం చేస్తున్నప్పుడు లోమశుడు అనే మహర్షి వాళ్ళని చూడటానికి వచ్చాడు. కుశల ప్రశ్నలు అయిన తరువాత లోమశుడు "ధర్మరాజా! మీరు తీర్థ యాత్రలు చెయ్యండి. మనసు కొంత కుదుటపడుతుంది. తీర్థ యాత్రలు చేసుకుంటూ అక్కడి స్థల విశేషాలు తెలుసుకుంటూ కాలక్షేపం చెయ్యండి. కాలం ఇట్టే గడిచిపోతుంది" అని సలహా ఇచ్చాడు.

## (గురువు లేని విద్య)

